




# విజయభాను




విశాఖపట్నం, శనివారం 10-09-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 301 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## చెరువులపైనే ప్రత్యేక దృష్టి పెట్టండి

- ప్రాజెక్టు పనుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా చూసుకోవాలి
- ఒక సమగ్రమైన అధ్యయనం చేసి ఈప్రాజెక్టును చేపట్టాలి
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



తాడేపల్లి, (విజయభాను న్యూస్) : ఏపీలో ఈఏపీ (ఎక్స్‌టర్నెల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్)పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. మొత్తం 10 ప్రాజెక్టుల కోసం రూ. 25,497.28 కోట్లు ఖర్చుచేస్తోంది ప్రభుత్వం. ఈ సందర్భంగా.. న్యూడెవలప్‌మెంట్ (ఎన్డీబీ)బ్యాంకు, ఏసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ), జపాన్ ఇంటర్నేషనల్ కోపరేషన్ ఏజెన్సీ (జైకా), ప్రపంచ బ్యాంకు, కేఎఫ్‌బీ బ్యాంకుల రుణసహాయంతో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులనూ సమీక్షించారు

ఈ సమీక్ష సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ.. ప్రాజెక్టు పనుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా చూసుకోవాలని, నిర్దేశిత సమయంలోగా ప్రాజెక్టులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**కరువు ప్రాంతాల్లో కాల్వల ద్వారా చెరువుల అనుసంధానం:**

రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర తదితర కరవు ప్రాంతాల్లో చెరువులను కాల్వల ద్వారా అనుసంధానం చేయాలని సీఎం జగన్.. అధికారులకు సూచించారు. నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని.. ఉండాల్సిన చోట చెరువులు ఉన్నాయా? లేవా? ఉన్న చెరువుల పరిస్థితి ఏంటి? తదితర అంశాలపై పూర్తిగా అధ్యయనం చేయాలని ఆదేశించారు.

ఒకవేళ అవసరమైన చోట చెరువులు లేకపోతే.. అక్కడ కొత్తగా చెరువులు నిర్మించాలన్న ఆయన.. ఈ చెరువులన్నింటినీకూడా గ్రావిటీ ద్వారా నీరు ప్రవహించేలా కాల్వలతో అనుసంధానం చేయాలని అధికారులకు చెప్పారు. దీనివల్ల భూగర్భజలాలు గణనీయంగా పెరుగుతాయని, పర్యావరణ సమతుల్యత కూడా ఉంటుందని సీఎం జగన్ పేర్కొన్నారు. చెరువు కింద చక్కగా భూములు సాగు జరుగుతుందని, వ్యవసాయం బాగుండడంతో ఉపాధి, ఆదాయాలు కూడా స్థిరంగా ఉంటాయని, ఒక సమగ్రమైన అధ్యయనం చేసి

తరువాయి 2లో..

## మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నాం

- అసెంబ్లీలో మళ్లీ బిల్లు పెడతాం
- సీఎం జగన్ ఎప్పుడైనా విశాఖ నుంచి పాలన ప్రారంభించవచ్చు
- అది పాదయాత్ర కాదు విశాఖ ప్రజలపై దండయాత్ర
- జరగబోయే పరిణామాలకు చంద్రబాబే బాధ్యుడు
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మూడు రాజధానులు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పునరుద్ఘాటించారు. దీనికి సంబంధించిన స్పష్టమైన బిల్లును అసెంబ్లీలో మళ్లీ ప్రవేశపెడ తామని ఆయన తెలియజేశారు. గతంలో రాజధానిపై అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును సవరించి కొత్త బిల్లు పెట్టాలనే ఆలోచన చేశామని, అయితే కోవిడ్ కారణంగా ఇది కొంత ఆలస్యం అయిందని ఆయన తెలియజేశారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ క్షణంనుంచైనా విశాఖ నుంచి పాలన ఆరంభించవచ్చు అని ఆయన తెలియజేశారు. శుక్రవారం స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖను పరిపాలనా రాజధానిగా చేసి ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడుగులు ముందుకు వేస్తుంటే, దానిని అడ్డుకునేందుకు చంద్రబాబునాయుడు అమరావతి ప్రాంత ప్రజలను రెచ్చగొట్టి అమరావతి నుంచి అరసవెల్లి యాత్రకు ఉసిగొల్పారని, ఈ యాత్రను ఉత్తరాంధ్ర ప్రజలపై చేస్తున్న దండయాత్రగా భావిస్తున్నామని అమర్నాథ్ అన్నారు. అమరావతిలో జరిగిన పుస్తకావిష్కరణ సభలో ప్రతిపక్ష నేత చంద్రబాబు సహా ఇతర పార్టీ నేతలు ముఖ్యమంత్రి గురించి చులకనగా,అవహేళనగా మాట్లాడడం సరికాదని అన్నారు. ఈ సభలో చంద్రబాబుతో పాటు ఉత్తరాంధ్ర ప్రాంత నాయకులు చేసిన

తరువాయి 2లో..

## ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ వర్చువల్ లో పాల్గొన్న జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భారత రాష్ట్రపతి శుక్రవారం ప్రధాన మంత్రి టిబి ముక్త్ భరత్ అభియాన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఆయన చాంబర్ నందు వీడియో కాన్ఫెరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి టి బి ముక్త్ భారత్ అభియాన్ ను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మూచే ప్రారంభించడం జరిగిందని, టిబి వ్యాధి లేని భారత్ ను చూడాలనేది ప్రధాన మంత్రి లక్ష్యమని, 2025 లోగా భారత్ పూర్తిగా టిబి వ్యాధిని నిర్మూలన చేయాలనే ప్రామాణికంగా తీసుకొని భారతదేశం పని చేస్తుందని, ఇది ఒక ప్రమాదకరమైన వ్యాధని,

తరువాయి 2లో..

## అమరావతి రైతుల మహాపాదయాత్రకు ఏపీ హైకోర్టు అనుమతి




అమరావతి, (విజయభాను న్యూస్) : రాజధాని రైతులు అమరావతి నుంచి అరసవల్లి వరకు తలపెట్టిన మహా పాదయాత్రకు ఏపీ హైకోర్టు అనుమతి ఇచ్చింది. పరిమిత ఆంక్షలతో పాదయాత్ర కొనసాగించుకోవచ్చని స్పష్టం చేసింది. అమరావతి రైతు ఉద్యమం ప్రారంభమై వెయ్యి రోజులకు చేరుకుంటున్న సందర్భంగా అమరావతి నుంచి శ్రీకాకుళం జిల్లా అరసవల్లి వరకు ఈనెల 12 నుంచి తలపెట్టిన మహాపాదయాత్రకు అనుమతి ఇచ్చేలా ఆదేశాలు జారీచేయాలని కోరుతూ అమరావతి పరిరక్షణ సమితి కార్యదర్శి గద్దె తిరుపతిరావు, ఎ.శివారెడ్డి

తరువాయి 2లో..

## ర్యాగింగ్ పై విద్యా సంస్థలు అప్రమత్తంగా ఉండాలి

### గీతం దంత కళాశాలలో డిసిఐ సభ్యుడు



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : విద్యార్థులను శారీరకంగా, మానసికంగా కుంగి పోయే స్థితికి తీసుకు వెళ్ళి భవిష్యత్తున నాశనం చేసేందుకు దారితీస్తున్న రాగింగ్ సంస్కృతి పెరగకుండా విద్యా సంస్థలు అప్రమత్తంగా ఉండాలని భారత దంత వైద్య మండలి (డిసిఐ) సభ్యుడు డాక్టర్ మహబూబ్ షేక్ సూచించారు. గీతం దంత వైద్య కశాశాల మరియు ఆసుపత్రిలో "రాగింగ్ చట్టాలపై" శుక్రవారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. 1970 సంవత్సరంలో దేశంలో ప్రారంభం అయిన ఈ విష సంస్కృతి క్రమేపి అన్ని విద్యా సంస్థలకు పాకడంతో 2009 సంవత్సరంలో సుప్రీం కోర్టు ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇప్పటి వరకు దేశంలో 2700 ర్యాగింగ్ కేసులు నమోదు కాగా 1300 మంది విద్యార్థులు శిక్షకు గురయ్యారని ఆయన తెలిపారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి), డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (డిసిఐ) తదితర సంస్థలో ర్యాగింగ్ నిరోదానికి ప్రత్యేక ఫిర్యాదు విభాగాన్ని, వెబ్‌సైట్‌ను, మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చాయన్నారు. కళాశాలలో చేరే జూనియర్‌లకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శకంగా ఉండాలి తప్ప ర్యాగింగ్ ద్వారా చదువు మానే స్థితికి తీసుకువెళ్ళకూడదన్నారు. విద్యా సంస్థలు జూనియర్ విద్యార్థులతో నిరంతరం సమావేశాలు నిర్వహణతో పాటు సీనియర్ విద్యార్థులతో సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు నిర్వహించి స్నేహపూర్వక సంబంధాలు నెలకొనేలా చేయాలన్నారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఎస్.రాజు మాట్లాడుతూ విద్యార్థుల మధ్య సంబంధాలు జీవితాంతం గుర్తుంచుకునేలా భవిష్యత్తు ఎదుగుదలకు దోహదపడేలా ఉండాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ లా నిపుణుడు ఆస్టిల్ ర్యాగింగ్ చట్టాలను వివరించారు. కార్యక్రమంలో గీతం దంత కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వై.రవిశంకర్, డాక్టర్ కె.వి.ప్రభాకర్, సీనియర్ డాక్టర్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## స్టీల్‌ప్లాంట్ అమ్మకం ఆపకుంటే

# మోడి ప్రభుత్వ పతనం తప్పదు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ స్టీల్‌ప్లాంటు, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపకుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పతనం తప్పదని ఉక్కు పరిరక్షణ కమిటీ, జెఏసి నేతలు హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ అమ్మకం వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ నేడు విశాఖలోని అన్ని ప్రభుత్వరంగ సంస్థల వద్ద నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈసందర్భంగా హెచ్.పి.సి.ఎల్ విశాఖ రిఫైనరీ మెయిన్ గేటు వద్ద జరిగిన సభలో విశాఖ ఉక్కు పరిరక్షణపోరాట కమిటీ ఛైర్మన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరశింగరావు, ఎఐటియుసి జిల్లా నాయకులు రామక్రిష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి బి.నాగభూషణం, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు, హెచ్ఎమ్స్ జిల్లా నాయకులు డి.అప్పారావు, జిల్లా కార్మిక, ప్రజాసంఘాల జెఏసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైఎస్ఆర్‌టియుసి నాయకులు పి.వి.సురేష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ కె.ఎం.కుమార మంగళం, జె.అయోద్యారాం మాట్లాడుతూ 32 మంది ప్రాణబలిదాలం, 64 గ్రామాల ప్రజలు 22 ఎకరాల భూత్యాగాలతో సాధించబడిన విశాఖ ఉక్కును అమ్మేహక్కు మోడీ ప్రభుత్వానికి ఎవడిచ్చాడని ప్రశ్నించారు. ప్రజల ఆస్థి అయిన ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం ద్వారా కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశద్రోహానికి పాల్పడుతోందని దుయ్యబట్టారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు డివిడెంట్లు ద్వారా లక్షల కోట్లు రూపాయాలు నిధులు సమకూరుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకం ద్వారా మోడి ప్రభుత్వం దేశ స్వావలంబనను తీవ్రంగా దెబ్బతీస్తోందన్నారు. త్యాగాలతో సాధించుకున్న స్టీల్‌ప్లాంటును ఎన్నిత్యాగాలు చేసైనా ప్రభుత్వరంగంలో కాపాడుకుంటామని, స్టీల్‌ప్లాంటును అమ్మేవాడు, కొనేవాడు ఎవడువచ్చిన ప్లాంటులో అడుగుపెట్టనీయమని హెచ్చరించారు. విశాల ఐక్యతతో స్టీల్‌ప్లాంటు, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కోసం జరుగుతున్న ఈఉధ్యమం విశాఖ కార్మిక వర్గ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని నేతలు వివరించారు.ఇదే ఐక్యతను మోడి ప్రభుత్వం మెడలు వంచే వరకు కొనసాగిస్తామని ప్రతిన బూనారు.


**హెచ్.పి.సి.ఎల్ యాజమాన్యం నిరంకుశత్వం విడనాడాలి..**

హెచ్.పి.సి.ఎల్ ఉద్యోగులు గేటు వద్ద నిరసనల్లో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని హెచ్.పి.సి.ఎల్ యాజమాన్యం సర్క్యులర్లు జారీ చేయడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిరచాయి. ఈ నిరంకుశత్వ చర్యలు బ్రిటిష్ పాలనను తలపిస్తున్నాయన్నారు. ఓ.ఎన్.జి.ఎ.సిపైన తద్వారా హెచ్.పి.సి.ఎల్ పైన ప్రయివేటు వేటుకు బిజెపి ప్రభుత్వం కత్తులు నూరుతోందని ఇందులో ముందుగా బల్కెపోయేది అధికారులేనని అప్పుడు మిమ్ములను ఎవ్వరు కాపాడతారని ప్రశ్నించారు.

కార్మికుల ప్రజాతంత్ర హక్కులను కాలరాసే ప్రయత్నాలు విరమించకుంటే యాజమాన్యం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, కె.పెంటారావు, టిఎన్‌టియుసి నాయకులు వి.రామమోహన్ కుమార్,ఎన్.లక్ష్మణరావు, ఐఎన్‌టియుసి నాయకులు తాతబాబు, ఎఐటియుసి నాయకులు కె.సత్యనారాయణ, జి.రాంబాబు, వైఎస్ఆర్‌టియుసి నాయకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర దానం పై నరసాపురంలో అవగాహన కార్యక్రమం




చోడవరం( విజయ భాను న్యూస్)- జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని నర్సా పురం గ్రామంలో నేత్ర దానం పై శుక్రవారం అవగాహన కార్య క్రమం నిర్వహించారు. సక్షమ్( సమదృష్టి క్షమత వికాస్ మరియు అనుసంధాన మండలి) ఆడారి గోవింద్ ఆధ్వర్యంలో నేత్రదానం ఆవశ్యకత పై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సక్షమ్ విశాఖ జిల్లా సమన్వయకర్త బొడ్డేడ ముత్యాలనాయుడు నేత్రదానం పై స్థానికులకు అవగాహన కల్పించారు. అంధత్వ నివారణకు నేత్రదానం ప్రధానమని, ఒక వ్యక్తి కళ్ళు ఇద్దరు కు కంటి చూపు ఇచ్చి వారి జీవితాలలో వెలుగులు నింపుతాయి అని నేత్ర దానం పై అవగాహన కల్పించారు. అలాగే వివిధ కంటి సమస్యలతో బాధ పడుతున్న వారికి గాయత్రి విద్యా పరిషత్ ఆస్పత్రిలో ఉచితంగా చికిత్స చేయడం జరుగుతుందని , ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలుకు శంకుస్థాపన చేసిన ఏమ్మెల్యే నాగిరెడ్డి



పరవాడ : జివిఎంసి 79వ వార్డు శనివాడ పరిధి జాబిలి హిల్స్ రోడ్డు నంబర్ 5 లో 15 లక్షల 50వేలు రూపాయలు వెచ్చించి చేపట్టిన సి సి డ్రైన్స్ ను శుక్రవారం గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గోనీ శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా అయన మాట్లడుతూ వైసిపితోనే అభివృద్ధి సాద్యపడుతుంది అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో 79వ వార్డు ఇంచార్జ్ అప్పికొండ మహాలక్ష్మి నాయుడు సీనియర్ నాయకులు పూర్ణ, గుర్రం శ్రీను, గణపతి ప్రసాద్ రాజు , ఇ ఇ ప్రసాద్ జీవీఎంసీ సిబ్బంది సచివాలయ సిబ్బంది జాబిలి హిల్స్ మహిళలుతథితర్లు పాలుగున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులు నివారణ



ములగాడ (విజయభాను న్యూస్) : పరిసర ప్రాంతాలను పరిశు భ్రముగా చేసుకోవడం వలన సీజనల్ వ్యాధులను నివారించవచ్చని పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 61 వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా అన్నారు . శుక్రవారం వార్డు పరిధిలో ప్రకాష్ నగరం , రామకృష్ణాపురం, ప్రాంతాలలో, మలేరియా విభాగము, వార్డు సచివాలయ సిబ్బంది, ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల నివారణకు నిర్వహించిన డ్రై డే కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ శుభ్రత పాటించి ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొనవలెనని , డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, తదితర వ్యాధుల పట్ల అవగాహన ఏర్పరచు కోవాలన్నారు. వాతావరణం మార్పులవలన వ్యాధులు ప్రబలిల్లె అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు. ప్రజలందరూ శుభ్రతను పాటించి ప్రతి మంగళవారం, శుక్రవారం , డ్రై డే కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించవలెనని కోరారు. ఈ కార్యక్రమమునకు సానిటరీ సిబ్బంది , వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైభవంగా శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ గణపతి స్వామికి సహస్ర నామార్చన



గాజువాక (విజయభాను న్యూస్ ): శ్రీహరిపురం ప్రధాన రహదారి వద్ద వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ లక్ష్మిగణపతి ఆలయం వద్ద గణపతి మహొత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతీ రోజు ఒక్కొక్క విశేషమైన పూజ చేస్తూ స్వామీవారికి హారతి ఇచ్చి హొమాలు చేస్తూ ఎంతో శాస్త్రోక్తంగ ఆలయ కమిటీ అద్వైర్యంలో జరుగుతున్నాయి. శుక్రవారం గౌరీ పూజ, సహస్ర నామర్చన, కుంకుమర్చన, శ్రీ లక్ష్మి గణపతి హొమం, రాజాశ్యామల హొమం అత్యంత వైభవంగా అర్చకుల మంత్రోచ్చారణ నడుమ జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. 10వ తేదీన స్వామి వారి ఊరేగింపు నిమోజ్జన, 11వ తేదీన అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహక కమిటీ ప్రతినిధులు కోరారు.

మొదటి పేజీ తరువాయి

# చెరువులపైనే ప్రత్యేక దృష్టి పెట్టండి

ఈప్రాజెక్టును చేపట్టాలని, ప్రపంచబ్యాంకు లాంటి ఆర్థిక సంస్థల సహాయంతో ముందుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు సీఎం జగన్.

**పోర్టులతో పెద్దఎత్తున అభివృద్ధి**

పనులు పూర్తిచేయకుండా వదిలేసిన బ్రిడ్జిలు, ఆర్వోబీలు, ఫ్లైఓవర్లు.. వీటిని పూర్తిచేయడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులకు సీఎం జగన్ సూచించారు. ‘‘రామాయపట్నం, మచిలీపట్నం, భావనపాడుల్లో మూడు పోర్టులు కడుతున్నాం. వీటిచుట్టుపక్కల అభివృద్ధి జరిగే అవకాశాలు బాగా ఉంటాయి కాబట్టి, వాటి పరిధిలో ల్యాండ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయడం అన్నది చాలా అవసరం. దీనివల్ల పోర్టు ఆధారితంగా పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని అధికారులతో సీఎం జగన్ పేర్కొన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో సీఎస్ సమీర్ శర్మ, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, ఆర్ధికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, రహదారులు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, పరిశ్రమలశాఖ డైరెక్టర్ జి సృజన, ఏపీయూఎఫ్ఐడీసీ ఎండీ పి రాజాబాబు.. ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మూడు రాజధానులకు

# కట్టుబడి ఉన్నాం

వ్యాఖ్యలను బట్టి చూస్తే వారు కూడా విశాఖ ప్రాంత వ్యతిరేకులుగా భావించవలసి వస్తోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాలను సమానంగా చూడాలని,అభివృద్ధి అనేది అంతటా జరగాలని ఆలోచించి మూడు రాజధానుల ప్రకటన చేస్తే, దానికి ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన వైసీపీ మినహా ఇతర రాజకీయ పార్టీల నేతలు వ్యతిరేకించడం అన్యాయమన్నారు. అమరావతిలోని 29 గ్రామాలు మాత్రమే అభివృద్ధి చెందాలని, రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి చెందకూడదన్న భావనతోనే ఈ సభను ఏర్పాటు చేసినట్లు అర్థం అవుతోందని అన్నారు. అమరావతి వద్దు అని చెప్పలేదు., అమరావతిని కూడా కలుపుకొని మూడురాజధానులు చేసి చూపిస్తామని, అందులో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అమర్నాథ్ స్పష్టం చేశారు. శ్రీకృష్ణ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా మూడు రాజధానుల ఏర్పాటు కోసం అడుగుముందుకు వేస్తుంటే దాన్ని వెనక్కి లాగే ప్రయత్నం చేస్తున్నారని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి ఒకటే రాజధానిగా చేస్తే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందక పోవడమే కాకుండా, అక్కడ రాజధాని నిర్మాణానికి లక్షా 10 వేల కోట్లు ఖర్చు అవుతుందని ఆయన అన్నారు. ఇంత మొత్తం రాజధానికి ఖర్చు పెట్టే కన్నా ఆ మొత్తంతో అనేక పథకాలను ప్రవేశపెట్టడానికి అవకాశం కలిగిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 15వేల కోట్లతో నాడు నేడు వంటి బృహత్తర కార్యక్రమం, ఆసుపత్రుల అభివృద్ధి, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను చేపట్టామని ఆయన చెప్పారు. విశాఖకు రాజధాని వద్దని చెప్పి, మొదటి సారి విశాఖ వచ్చిన చంద్రబాబును ఇక్కడి ప్రజలు ఎలా వెనక్కి పంపించారో అందరికీ తెలుసనీ అమర్నాథ్ అన్నారు. అయినా చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రపై దండయాత్ర చేయడానికి వివిధ పార్టీల నాయకులను రెచ్చగొట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర ప్రజలు సౌమ్యులు. అలా అని పాదయాత్రల పేరుతో దండయాత్రలు చేస్తే చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ అభివృద్ధికి తానే శంకుస్థాపన చేశానని చెప్పుకుంటూ పిచ్చిపట్టినట్టు వ్యవహరిస్తున్న చంద్రబాబును వదిలేస్తే చార్మినార్ కూడా తానే కట్టేననేని చెబుతాడని అన్నారు. హైదరాబాద్ను అంతగా అభివృద్ధి చేసి ఉంటే, ఆ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎందుకు కనుమరుగు అయిందని అమర్నాథ్ ప్రశ్నించారు. హైటెక్ సిటీకి అప్పటి ముఖ్యమంత్రి జనార్ధన్ రెడ్డి శంకుస్థాపన చేస్తే చంద్రబాబునాయుడు ప్రారంభోత్సవం మాత్రమే చేశారని ఆయన చెప్పారు. రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతే లక్షలాది మందికి ఉద్యోగాలు లభించాయని ఆయన తెలియజేశారు. చంద్రబాబు నాయుడు హయాంలో విజయవంతంగా పూర్తి చేసిన ఏకైక ప్రాజెక్ట్ హెరిటేజ్ ఒక్కటేనని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. పేదవాడికి సైతం ఉన్నత విద్య, వైద్యం అందించాలన్న మంచి ఆలోచన చంద్రబాబుకి ఎప్పుడైనా వచ్చిందా? అని ప్రశ్నించారు. అమరావతిలో పేదవారిని చంపి, ధనవంతులని బతికించాలన్న దురాలోచన కలిగిన చంద్రబాబు స్వలాభాలను ప్రజలు గమనిస్తున్నారని, అతనికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.సిపిఐ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ తులసి రెడ్డి వంటి డస్ట్ బిన్ నేతలను పక్కన పెట్టుకుని ఇష్టారాజ్యంగా ప్రసంగాలు చేస్తే చూస్తూ ఊరుకోమని, యాత్రల పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అమర్ నాథ్ హెచ్చరించారు. శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందని, అందుకే పాదయాత్రకు అనుమతులు నిరాకరించామని ఆయన తెలియజేశారు. ఒకప్పుడు అమరావతి దేవతల రాజధాని, చంద్రబాబు నిర్మించాలనుకున్నది దెయ్యాల, రాక్షసుల రాజధాని అని అమర్ నాథ్ అన్నారు. బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు మూడు రాజధానులు గురించి చేసిన వ్యాఖ్యలపై అమర్ నాథ్ స్పందిస్తూ, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఆయన స్పష్టమైన వివరణ ఇచ్చిన తర్వాతే ఈ విషయం గురించి మాట్లాడాలని ఆయన అన్నారు. ఇలా ఉండగా అసెంబ్లీ సమావేశాల అనంతరం భోగాపురం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నామని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ వర్చువల్ లో పాల్గొన్న జివిఎంసి కమిషనర్

అవగాహన రహితం వలన పేద వర్గానికి చెందిన ప్రజలు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతున్నానని, ఇందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, సాధ్యమైనంత వరకు ఈ వ్యాధి నిర్మూలన చేయుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, రోగులకు అన్ని సదుపాయాలతో వైద్య సేవలు అందించి వ్యాధి పూర్తి నిర్మూలన దిశగా అడుగులు వేసేందుకు కృషి చేస్తున్నారని రాష్ట్రపతి తన ప్రశంగంలో ప్రధాన మంత్రిని అభినందించారని కమిషనర్ తెలిపారు. ఈ మధ్యకాలంలో అన్ని దేశాలలో టిబి వ్యాధి నిర్మూలన చేయుటకు కృషి చేస్తున్నందున మన భారత దేశం గత 5 సంవత్సరాలు ముందునుండే ఈ వ్యాధిని అరికట్టేందుకు కృషి చేయడం జరుగుతుందని భారత రాష్ట్రపతి వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా తెలిపారని కమిషనర్ తెలిపారు.

## అమరావతి రైతుల మహాపాదయాత్రకు ఏపీ హైకోర్టు అనుమతి

హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశముందంటూ పాదయాత్రకు గురువారం అర్ధరాత్రి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి అనుమతి నిరాకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పాదయాత్రకు డీజీపీ అనుమతి నిరాకరించిన నేపథ్యంలో రైతులు వేసిన పిటిషన్‌ను శుక్రవారం మొదటికేసుగా ధర్మాసనం విచారించింది. పాదయాత్ర అనుమతి కోసం పోలీసులకు ఈరోజే దరఖాస్తు చేసుకోవాలని రైతుకు న్యాయస్థానం సూచించింది. రైతుల దరఖాస్తును పరిశీలించి వెంటనే అనుమతులివ్వాలని పోలీసుశాఖను హైకోర్టు ఆదేశించింది. పాదయాత్రలో 600 మంది పాల్గొనేలా అనుమతించింది. పాదయాత్ర ముగింపు సభకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది ఉన్నం మురళీధరరావు వాదనలు వినిపించారు.

## ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షునిగా నవరత్నాల, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి



విజయవాడ, (విజయభాను న్యూస్) : రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ చైర్మన్ నవరత్నాల ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షునిగా బాధ్యతలను స్వీకరించారు. విజయవాడ క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సాంబశివ నాయుడు నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన నియామకంతో యూనియన్ కు ఎంతో బలం చేకూరుతుందని ఈ సందర్భంగా సాంబశివనాయుడు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## గీతంలో విదేశీ వర్సిటీల అవగాహన సదస్సు




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : అమెరికా, యుకేలలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం సంయుక్తంగా అవగాహన సదస్సును నిర్వహించారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ కేంపస్ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా విదేశీ విద్యాలయాల ప్రతినిధులు పాల్గొని తాము అందిస్తున్న కోర్సుల వివిరాలను తెలియ జేశారు. అమెరికాకు చెందిన నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీ, జార్జి మాసెన్ యూనివర్సిటీ, శాన్‌జోస్ స్టేట్ యూనివర్సిటీ, సెంయిట్ లూయిస్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ న్యూ హ్యాంప్ షైర్ లతో పాటు యుకె కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ చెస్టర్, యూనివర్సిటీ ఆఫ్ పోర్ట్స్‌మౌత్, ఇటలీ విశ్వవిద్యాలయాలు ఈ సదస్సులో పాల్గొన్నాయని గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ రవికాంత్ తెలిపారు. త్వరలో కెనడా, ఐర్లాండ్ విశ్వవిద్యాలయాలతో సదస్సు ఏర్పాటు చేస్తామన్నారు.

## విష జ్వరాలు పై అధికారులు స్పందించాలి



మధురవాడ (విజయభాను న్యూస్ ) : మహా విశాఖ జోన్ 2 పరిధిలో డెంగ్యూ జ్వరాలు బారినపడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని రత్నగిరి కాలనీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు, ఈ మేరకు శుక్రవారం వాట్సప్ ద్వారా జోనల్ కమిషనర్ కు మరియు ఆరోగ్య శాఖ కు వినతులు పంపించారు. స్థానిక ప్రజలు ఇప్పటికే ఆసుపత్రిలో డెంగ్యూ జ్వరాలు తో చికిత్స పొందుతున్నారని, ఈ ప్రాణాంతకమైన డెంగ్యూ జ్వరాలు మిగతా ప్రాంతాలకు ప్రబలక ముందే తగు జాగ్రత్తలు తీసుకొని నివారణ చర్యలు చేపట్టాలని కోరారు, అదేవిధంగా దోమల నివారణకు ఫాగింగ్ మిషన్లు ఏర్పాటు చేసి అవసరమైన ప్రాంతాల్లో ఉపయోగించాలని అలాగే ప్రజారోగ్య శాఖ కూడా తక్షణ చర్యలు చేపట్టాలని కోరినట్లు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## 5 వ వార్డులో అన్నసమరాధనులు



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ జోన్ 2 పరిధిలో వినాయక నవరాత్రి మహోత్సవంలో భాగంగా శుక్రవారం 5వ వార్డ్ లో శ్రీ విజయగణపతి దేవాలయం గణేష్ నగర్,సద్గురు సాయినాథ్ కాలనీ, కార్పెంటర్స్ కాలనీ, మారికవలసగ్రామం తదితర ప్రాంతాల్లో మండపాలవద్ద భారీ అన్నసమరాధనలు నిర్వహించారు.కార్యక్రమాలకు ముఖ్య అతిధులుగా వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత, రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లిలక్ష్మణరావు పాల్గొని ప్రారంభించారు, కార్యక్రమాల్లో కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ అన్నదానమంతటి గొప్పకార్యక్రమం లేదని, ఉత్సవ కమిటీలను, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజక వర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మిశ్రీను,5వ వార్డ్ టీడీపీ ప్రధాన కార్యదర్శి ఈగల రవి,కోరాయి సురేష్ ,పురోహితులు పద్మనాభశర్మ,నవీన్ శర్మ, నక్కాన సూర్యప్రకాష్,వార్డ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లంకా రాజేంద్రప్రసాద్(పొట్టిప్రసాద్), వేమిరెడ్డిగణపతి,మోహన్, శ్రీను, ఆవాలనిలయ్య,ముచ్చి రామునాయుడు, మన్యాలహనుమంతు,గంధం సూర్యనారాయణ,శ్రావణి సుబ్బారావు,రేణుక,మంగమ్మ, రత్నం, పద్మ, జోష్ణ,లక్ష్మి, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జోరు వానలోనూ.. గడప గడపకు మన ప్రభుత్వం



సబ్బవరం (విజయభాను న్యూస్) : పెందుర్తి నియోజకవర్గం, సబ్బవరం మండలం, పైడివాడ అగ్రహారం గ్రామంలో జోరు వానలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. పైడివాడ అగ్రహారం గ్రామంలో శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ప్రతీ గడపకు వెళ్లి ఈ మూడేళ్ళ కాలంలో పేద వర్గాలకు ఎంత లబ్ది చేకూర్చామో ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. మరో మారు పెందుర్తి నియోజకవర్గానికి మీరే ఎమ్మెల్యే కావాలని.. రాష్ట్రానికి జగన్ గారే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించేలా గౌరవ ఎమ్మెల్యే గారు అదికాకులకు ఆదేశాలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు గారు ,ఎంపీపీ బొకమ్ సూర్య కుమారి రాము నాయుడు గారు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కోతాన రాము గారు వైస్ ఎంపీపీలు చొక్కాకుల గోవింద్ వాయుపత్ర రాము, మండల పార్టీ అధ్యక్షులు కర్రి బాబు గారు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు మెంబర్లు ఎంపీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు వాలంటీర్స్ సచివాలయం సిబ్బంది ఎమ్మార్వో గారు ఎంపీడీవో వివిధ అధికారులు అందరూ పాల్గొన్నారు కార్యక్రమం స్థానిక సర్పంచ్ వడ్డాది అప్పలరాజు సీనియర్ నాయకులు పచ్చేటి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది

## కొండిబ గ్రామానికి త్రాగు నీరు నిమిత్తం నిధులు మంజూరు చేసిన చైర్పర్శన్ సుభద్ర కి , జెడ్పీటీసీ గంగరాజు కి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పున్నమ్మ,



అనంతగిరి , విజయభాను న్యూస్, జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర 5 నెలల క్రితం కొండిబ పంచాయతీలో పర్యటించినప్పుడు కొండిబ గ్రామానికి మంచి నీటి సౌకర్యం కల్పించుటకు నిధులు మంజూరు చేయాలని కొండిబ సర్పంచ్ పి. పున్నమ్మ, జడ్పీటీసీ గంగరాజుకు, కొండిబ పంచాయతీ అన్నీ పార్టీల నాయకులు మరియు గ్రామస్తులు కోరగా వెంటనే స్పందించిన జడ్పీ చైర్మన్ తప్పకుండా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు... ఆ హామీని నిలబెట్టుకొంటూ కొండిబ గ్రామానికి శాశ్వత మంచినీటి సౌకర్యం నిమిత్తం 10 లక్షలు మంజూరు చేసినందుకు జడ్పీ చైర్మన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర గారికి మరియు నిధుల మంజూరు కోసం విషయాన్ని పదే పదే జడ్పీ సమావేశంలో ప్రస్తావిస్తూ నిధుల మంజూరుకు కృషి చేసిన అనంతగిరి జడ్పీటీసీ గంగరాజు కి మా కొండిబ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు కొండిబ సర్పంచ్ పి,పున్నమ్మ తెలియజేసారు.

## 20 వేలు పలికినా చోడవరం స్వయంభూ విఘ్నేశ్వర స్వామి లడ్డు ప్రసాదం

**- లడ్డూ ప్రసాదం దక్కించుకోవడం సంతోషంగా ఉంది.**

**- వైసిపి నాయకులు శరగడం సిమ్మి నాయుడు**



చోడవరం( విజయ భాను న్యూస్)- మరో కాణిపాకంగా విరాజిల్లుతున్న అనకాపల్లి జిల్లా చోడవరం పట్టణంలో స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల లడ్డూ ప్రసాదం అడ్డూరు గ్రామ వైసిపి సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు 20 వేల రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు గురువారం రాత్రి పండిత ఆశీర్వచనాలు అనంతరం ఆలయ గౌరవ అధ్యక్షులు పప్పల జయదేవ్, దేవదాయ శాఖ అధికారి సత్యనారాయణ మూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు తదితరుల సమక్షంలో లడ్డు వేలం పాటను నిర్వహించగా అత్యధికంగా 20 వేల రూపాయలకు సిమ్మి నాయుడు దక్కించుకొని, భక్తులకు పంపిణీ చేశారు. ఈ ఏడాది కార్యసిద్ధి విఘ్నేశ్వర స్వామి లడ్డు ప్రసాదం వేలంపాటలో తనకు దక్కడం సంతోషం గా ఉందన్నారు. ప్రజలందరినీ సుఖ సంతోషాలతో చూడాలని విఘ్నేశ్వర స్వామి వేడుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, ఆలయ చైర్మన్, మరియు కమిటీ సభ్యులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పూడిమడకలో భారీ అన్న సమారాధన

### వినాయకుని పూజలో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మత్స్యకార గ్రామమైన పూడిమడకలో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా జరిగాయి . ఇందులో భాగంగా పూడిమడక శివారు కొండపాలెంలో మాజీ వైస్ ఎంపీపీ ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు . ముందుగా గణేష్ మాలధారణ చేపట్టిన స్వాములకు అన్న ప్రసాదం నిర్వహించి అన్న సమారాధన ప్రారంభించారు . పూడిమడకలో నాలుగు గ్రామాలకు చెందిన మహిళలు ,యువత పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు . తొమ్మిది రోజులు పాటు భక్తుల విశేష పూజలు అందుకున్న గణేష్ నిమజ్జనం వేడుకలు పండుగ వాతావరణంలో ముగిశాయి .

## శశి విద్యార్థులకు అత్యుత్తమ ర్యాంకులు

భీమునిపట్నం: నేడు ప్రకటించిన నీట్ ఫలితాల లో శశి,విశాఖ క్యాంపస్ కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని శశి విద్యాసంస్థ ల చైర్మన్ బూరుగు పల్లి వేణుగోపాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.నీట్ 720 మార్కులు కు గాను 690 మార్కులతో ఎం. విపుల్ 263 ర్యాంక్,కె.భరత్ చంద్ర 607 మార్కులు,పి.సాయి సమీర్ 606 మార్కులు,కె.దుర్గా మనోజ్ 605 మార్కులు,550 మార్కులు పైన 16 మంది,500 మార్కులు పైన 35 మంది సాధించారనీ,సుమారు 40 మంది మెడిసిన్ సీట్లు సాధించగలిగారనీ చెప్పారు. ర్యాంక్ లు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను శశి విద్యాసంస్థ వైస్ చైర్మన్ మేకా. నరేంద్ర కృష్ణ మాట్లాడుతూ కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించగలరనీ శశి కళాశాల విద్యార్థులు నిరూపించారనీ చెప్పారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థుల కు ఆయన తో పాటు కరస్పాండెంట్ క్రాంతి సుధ అభినందనలు తెలిపారు.

## గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమం



ఆనందపురం: భారతీయ జనతా పార్టీ కార్యకర్తను వారి వారి ఇంటికి వెళ్ళి కలుసుకొనే (గృహ సంపర్క్ అభియాన్) కార్యక్రమాన్ని ఆనందపురం మండలంలో వెల్లంకి శక్తి కేంద్రంలో బూత్ స్థాయిలో కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ మాట్లాడుతూ గృహ సంపర్క్ అభియాన్ లో భాగంగా మా గ్రామ పంచాయతీ లో ఉన్న బూత్ స్థాయిలో బిజేపి కార్యకర్తలకు, ప్రధానమంత్రి నరేంద్ర మోధీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను బూత్ స్థాయిలో ప్రసారం చేసి,బిజేపి పార్టీ నీ గ్రామ స్థాయిలో బలోపేతం చేయడం మీ మీ చేతిలో ఉందని, మన గ్రామం తో పాటు ఆనం దపురం మండలంలో అన్ని గ్రామాల్లో 3000 పైగా ఈ శ్రమ్ కార్డులు, ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్, ప్రధానమంత్రి ఆయుష్మాన్ కార్డులు, ( హెల్త్ కార్డులు) ఫ్రీ రేషన్,జన్ దన్ యోజన, ముద్ర యోజన ద్వారా, పీఎం కిసాన్ సుకన్య సమృద్ధి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు మాత్రమే ప్రజలకు అందుతున్నాయని,రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడలేదని, .ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన ఇల్లు,అసలైన నిరుపేదలకు అందలేదని, బిజేపి కార్యకర్తలు కుటుంబాలకు . ఈ సందర్భంగా, బిజేపీ బూత్ స్థాయి కార్యకర్తలకు,ఈ- శ్రమ్ కార్డులు,హెల్త్ కార్డులు, అందజేశారు.ఈ సందర్భంగా బిజేపి కార్యకర్తల ఇళ్లపై బిజేపి జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధ్యక్షులు,పి.సాయి రమేష్, బోర శ్రీను,దుక్క అప్పల సూరి,సాయి కిశోర్,ఇంటి సత్తి కే.వి.వి. సూర్య నారాయణ, రాజు, కొమ్ము శంకర్,చుక్క రమణ,మహేశ్ గోష్, మరియు బూత్ స్థాయి సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం

ఆనందపురం : ఆనందపురం గ్రామం 24 కోలనీలో బారి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంకి విరాళం ఇచ్చిన దాతలు మాజీ ఏ యం సి చైర్మన్ కోరాడ నాగభూషణ్ రావు కుమార్డు వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ రావు పది వేల రూపాయలు విరాళం అందజేశారు. జై జావన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్ప రాజశేఖర్ కుప్ప సూరిబాబు కుప్ప చెంచునాయుడు ఎక్స్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఇమంది శ్రీనివాసు రావు గ విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం సబ్ ఇన్స్పెక్టర్ నరసింహ మూర్తి మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ కార్మికులు నిరసన




గాజువాక (విజయభాను న్యూస్) : ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు వ్యతిరేఖంగా , షిప్ యార్డ్ లో ఉన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ షిప్ యార్డ్ అఖిలపక్షం, స్టీల్ ప్లాంట్ అఖిల పక్ష నాయకులు కలిసి శుక్రవారం ఉదయం షిప్ యార్డ్ ప్రధాన ద్వారం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు . యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ విధానాలను ఎండకడుతూ భవిష్యత్ లో అన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రయివేట్ పరం చేయడానికి కుట్ర పన్నుతున్నాదని, అందువలన విశాఖ లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులంతా ఐక్యత తో ఉండాలని షిప్ యార్డ్ లో పనిచేస్తున్న ఎల్ అండ్ ఎం సీరీస్ కార్మికుల పర్మినెంట్ చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్టీల్ ప్లాంట్ అఖిలపక్ష కార్మిక నాయకులు,షిప్ యార్డ్ అఖిల పక్ష కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ ఐగా టి.మల్లేశ్వరావు బాద్యతలు స్వీకరణ



పరవాడ : పరవాడ నూతన సబ్ ఇన్స్ పైక్టర్ గా టి.మల్లేశ్వరావు శుక్రవారము బాద్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా స్దానిక విలేఖర్లుతో ఎస్ ఐ మల్లేశ్వరావు మాట్లడుతూ 2012బ్యాచ్ కి చెందినవారు అన్నారు. ఇటీవలే జరిగిన సాదారణ బదిలీలో బాగంగా పరవాడ పోలీసుస్టేషన్ కు విచ్చేసారు. శాంతిభద్రతలు పరిరక్షణకు కృషిచేస్తాను అని తెలిపారు.

విజయభాను

## సంపాదకీయం

### చిత్తశుద్ధి ముఖ్యం

దేశ ప్రజలందరికీ విద్యనందించాలనే సదుద్దేశ్యంతో రాజ్యాంగ నిర్మాతలు విద్యను ఒక హక్కుగా రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడిచాయి. పాలకులు అనుసరించిన విధానాల కారణంగా చదువు సంతలో సరుకుగా మారింది. కార్పొరేట్ విజృంభణతో సర్కారీ బడులు వెలవెలపోయాయి. పేద, మధ్య తరగతి ప్రజలకు పిల్లలను చదివించడం తలకు మించిన భారంగా మారింది. దీంతో విద్యా రంగంలో తీవ్ర అసమానతలు నెలకొన్నాయి. కరోనా విజృంభణతో అసమానతల వికృత రూపం బట్టబయలైంది. మరోవైపు కార్పొరేట్ విద్యాసంస్థలు ర్యాంకర్లను తయారుచేసే కర్మాగారాలుగా, విద్యార్థులు ముడిసరుకుగా మారిపోయారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎం-శ్రీ) పథకం కింద దేశ వ్యాప్తంగా 14,500 పాఠశాలలను అప్‌గ్రేడ్ చేస్తామంటూ ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. భవిష్యత్తులో మరిన్ని పాఠశాలలకు దీనిని విస్తరిస్తామని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

విద్యారంగమంటే కేరళ రాష్ట్రం గుర్తురావడం అత్యంత సహజం. దశాబ్దాల కిందటే నూరు శాతం అక్షరాస్యత సాధించిన ఆ రాష్ట్రం ప్రతి ఒక్క విద్యార్థికి చదువును అందిస్తోంది. సమ్మిళిత (ఇంక్లూజివ్) వ్యవస్థల గురించి అందరూ ఇప్పుడు మాట్లాడుతుంటే, విద్యారంగంలో ఆ లక్ష్యాన్ని ఎప్పుడో సాధించడమే కేరళ ప్రత్యేకత! కరోనా సమయంలో ఆన్‌లైన్ వ్యవస్థను విస్తరించడం ద్వారా విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకుంది. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో 4,600కు పైగా పాఠశాలల్లో 45 వేలకు పైగా తరగతి గదులను స్మార్ట్ క్లాస్ రూమ్స్‌గా తీర్చిదిద్దింది. రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన తరగతి గదులను, పాఠశాలలను కూడా ఇదే తరహాలో అభివృద్ధి చేయడానికి అవసరమైన మౌలికవనరుల కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేస్తోంది. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు వివిధ సర్వేలు తేలుస్తున్నాయి. అందుకే, విద్యారంగంలో కేరళ మోడల్ దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం కూడా విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచి, ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర బడ్జెట్‌లో 25 శాతం నిధులను అక్కడి ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఉపాధ్యాయుల శిక్షణ, సిలబస్ రూపకల్పనపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించింది. స్టాలిన్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం కూడా ఈ దిశలో అడుగులు వేస్తోంది. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, మోడల్ స్కూళ్లగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతోంది. మన రాష్ట్రంలో మాత్రం దీనికి భిన్నమైన పరిస్థితులు నెలకొనడం బాధాకరం. ప్రభుత్వ పాఠశాలలను మరింత పెంచడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం విలీనం బాట పట్టింది. ఫలితంగా డ్రాప్‌అవుట్లు పెరుగుతాయన్న ఆందోళనను పట్టించు కోవడం లేదు. యాప్‌ల పేరుతో ఉపాధ్యాయులపై అసలు పనికన్నా కొసరు బరువును ఎక్కువగా మోపిన ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం గళం విప్పితే క్రిమినల్ కేసులు పెట్టడం ఘోరం. బడులు దూరాభారమై విద్యార్థులు, అభద్రతతో ఉపాధ్యాయులు సతమత మయ్యే పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి.

స్థానిక అవసరాలు, సంస్కృతులకు అనుగుణంగా విద్యా వ్యవస్థను, సిలబస్‌ను రూపొందించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం ఇచ్చింది. అయితే, వివిధ రంగాలపై జరుపుతున్న దాడుల తరహాలోనే విద్యారంగంపై కూడా మోడీ ప్రభుత్వం దృష్టి సారించింది. నూతన విద్యా విధానాన్ని రాష్ట్రాలపై బలవంతంగా రుద్దడం ద్వారా వాటి హక్కులను కబళిస్తోంది. దీనిలో భాగంగానే అశాస్త్రీయమైన భావజాలాన్ని, మూఢనమ్మకాలను పెంచే పాఠ్యాంశాలను, చరిత్రకు సంబంధంలేని కట్టుకథలతో విద్యార్థుల మెదళ్లను కబళించడానికి ప్రయత్నిస్తోంది. ఈ తరహా ప్రయత్నాలు విద్యార్థుల భవిష్యత్తును దెబ్బ తీయడంతో పాటు దేశాభివృద్ధిని శతాబ్దాల వెనక్కి తీసుకుపోతాయన్న అభిప్రాయాలను మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తాజాగా ప్రకటించిన పాఠశాలల అప్‌గ్రేడ్ ప్రక్రియకు నూతన విద్యా విధానానికి కేంద్ర ప్రభుత్వం ముడిపెట్టింది. దేశంలోని విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికే ఈ పథకాన్ని చేపట్టినట్టు మోడీ చేసిన ప్రకటనలో చిత్త శుద్ధి ప్రశ్నార్థకం.

# సీఎం జగన్ ను విమర్శించే స్థాయి విష్ణుకుమార్ రాజుకి లేదు

- తప్పుడు ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు
- చంద్రబాబు,లోకేష్ డైరెక్షన్లోనే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతున్నారు
- రానున్న ఎన్నికల్లో విష్ణుకుమార్ రాజు ఏ పార్టీ తరపున పోటీ చేస్తారో సంపత్ వినాయకుని సాక్షిగా చెప్పాలి
- నెడ్ క్యాప్ చైర్మన్,ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు







విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై మాజీ శాసనసభ్యులు పి విష్ణుకుమార్ రాజు అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు విశాఖ సంపత్ వినాయక ఆలయం వద్ద ప్రమాణానికి సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుండి పార్టీ నాయకులతో కలిసి బయలుదేరి సంపత్ వినాయక ఆలయం వరకు భారీ ర్యాలీగా వెళ్ళి సంపత్ వినాయక గుడిలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడ 45 నిమిషాలపాటు వేచి విష్ణుకుమార్ రాజు రాక పోవటంతో ఈ సందర్భంగా మీడియాతో కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని విమర్శించే స్థాయి మాజీ శాసనసభ్యులు విష్ణు కుమార్ రాజుకు లేదని వై.యస్ జగన్మోహన్ రెడ్డి పై తప్పుడు ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. ముఖ్యమంత్రి ని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంను విమర్శించే ముందు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. ఈ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆయన కొడుకు లోకేష్ బాబు డైరెక్షన్లో విష్ణుకుమార్ రాజు మాట్లాడుతున్నారని అన్నారు. మైక్ బిజెపి ది, అజెండా తెలుగుదేశం పార్టీది వినిపిస్తున్నాడని.. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ తరపున పోటీ చేస్తారో విష్ణుకుమార్ రాజు సంపత్ వినాయక గుడి వద్ద ప్రమాణం చేయాలని నేను సవాలు చేయగా ఆ సవాలను విష్ణుకుమార్ రాజు స్వీకరించలేకపోయరని ఈ సందర్భంగా కె కె రాజు విమర్శించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపాహనూక్, అల్లు శంకర్రావు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పేడాడ రమణి కుమారి, స్టాండింగ్ కమిటీ మెంబర్, బర్కత్ అలీ,14వ వార్డ్ కార్పొరేటర్ కఠారి అనిల్ కుమార్ రాజు, మరియు కార్పొరేటర్లు, రాష్ట్ర స్థాయి పలు అనుబంధ సంఘాల చైర్మన్లు,డైరెక్టర్ లు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సేఫ్ బీచ్ గా విశాఖ సాగర తీరం

## జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లికార్జున





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ సాగర తీరాన్ని సేఫ్ బీచ్ గా రూపు దిద్దుతామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున తెలిపారు. శుక్రవారం సాయంత్రం సాగర్ తీరంలో అర్.కే. బీచ్ వద్ద ఆయన బ్యాటరీ సహాయంతో పనిచేసే లైఫ్ బాయ్ అనే రోబోటిక్ బోట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోబోటిక్ బోట్ ఎవరైనా సముద్రంలో గల్లంతయినట్లయితే 700 మీటర్ల వరకు 7 కిలోమీటర్ల వేగంతో వెళ్లి రక్షిస్తుందన్నారు. సముద్రంలో ముంపుకు గురైన వారిని తక్షణం రక్షించుటకు ఉపయోగపడుతుందన్నారు. పర్యాటక ప్రాంతమైన విశాఖ సాగర తీరంలో నిత్యం పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉన్నందున వారి భద్రతకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జీవీఎంసీ సహకారంతో 39 మంది గజ ఈతగాలను బీచ్ లో నియమించడం జరిగిందన్నారు. వారికి కావలసిన లైఫ్ జాకెట్లు ఇతర సామగ్రిని సమకూర్చడమైందన్నారు.

ఈ కార్యక్రమం అనంతరం జీవీఎంసీ మేయర్, జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ తీరంలో గల స్థానిక దుకాణదారుల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ బ్యాగులు, బాటిల్స్ , ప్లాస్టిక్ స్పూన్స్ వంటి వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించవద్దని , ప్రోత్సహించవద్దని తెలియజేశారు . వీటి వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను వివరించారు. ఎవరైనా అక్రమంగా వినియోగించినట్లయితే చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మి షా, మున్సిపల్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలి



అనంతగిరి, విజయభాను, న్యూస్ : అనంతగిరి.. ఆశా వర్కర్లకు కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పినకోట పిహేసిలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా,

ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటుతుందని కాని కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని విమర్శించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ నెల 20న చలో పాడేరు కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో ఆశావర్కర్లు సిహెచ్ డబ్ల్యు లు వెంకటలక్ష్మి మల్లమ్మ సిఐటియు నాయకులు భీమరాజు కొండబాబు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎస్ఎస్‌పై గీతం నర్సింగ్ విద్యార్థులకు అవగాహన




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రపంచంలోనే అతి పెద్ద యువ సేవా విభాగంగా పేరు పొందిందని, విద్యార్థి దశలో యువతకు దేశం పట్ల, సమాజం పట్ల బాధ్యతను గుర్తు చేయడంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తోందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ పేర్కొన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్‌లో నూతన విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజ సేవకు పరిధులు లేవని గీతం విద్యార్థులు పల్స్ పోలియో, స్వచ్ఛ భారత్, అటవి సంరక్షణ, గ్రామాలను, పాఠశాలలను దత్తతకు స్వీకరించడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందారని ఆయన తెలిపారు. ఇంజనీరింగ్, లా, ఆర్కిటెక్చర్, ఎంబిబిఎస్, ఫార్మశీ వంటి కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వలంటీర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం గీతంలో వెయ్యి మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వివిధ సమాజ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు. గీతం నర్సింగ్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.లక్ష్మమ్మ మాట్లాడుతూ గ్రామాలలో వైద్య శిబిరాల నిర్వహణ, డెంగ్యు వంటి వ్యాధులపై అవగాహన, తల్లిపాల ప్రాధాన్యత, నేత్రదానం ప్రాధాన్యతపై పలు కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి.మాలతి తదితరులు పాల్గొన్నారు.


# తోటలూరు, రావణాపల్లిలో టీడీపీ నేతల పర్యటన

కొయ్యూరు : కొయ్యూరు మండలం తోటలూరు, రావణాపల్లి గ్రామాలలో టీడీపీ రాష్ట్ర నాయకులు ఎంవివి.ప్రసాద్, మాజీ జెడ్పిటిసి గాడి శ్రీరామ్మూర్తిలు పర్యటించారు. నాటి తెదేపా ప్రభుత్వ హయాంలోనే గ్రామాలన్ని అభివృద్ధి చెందిందని, ప్రతి ఒక్కరికి హౌసింగ్ మంజూరు చేశామని, అర్హులైన వారందరికీ పింఛన్లు పంపిణీ చేశామని ఎంవివి ప్రసాద్ అన్నారు. నేడు సీఎం జగన్ పాలనలో అభివృద్ధి శూన్యమని, గడపగడపకు వెళితే సమస్యలు తెలుసుకోలేక, వారి కనుకూలంగా ఉన్న గ్రామాలను మాత్రమే గడపగడప కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. అలాగే అర్హులైన వారికి కొంతమందికి పింఛన్లు తొలగించారని, ఇది వారి స్వార్ధ ప్రయోజనాలకే వదిలేసామన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి ని చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ వైసీపీ నాయకులను నిడదీయాలన్నారు అభివృద్ధిని ఏం చేశారో చూపించాలని అడగాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత శివరామరాజు, బాస రాముతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతల వీధిలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహణ డెంగ్యూ వ్యాధి పై అవగాహన

అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు. చింతలవీధి ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని చింతలవీధి కాలనీలో జిల్లా మలేరియా ఆరోగ్య కేంద్రం సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీ ధనుంజయ్ గారి ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి శ్రీ ధనుంజయ ప్రజలకు అవగాహన కల్పిస్తూ.ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాటర్ బాటిల్ లు నీటి తొట్టెలు నీరు నిల్వ ఉంచే డ్రమ్ములు, కొబ్బరి బోండాలు, బండి టైర్లు వద్ద నీరు నిల్వ ఉండకుండా ,తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిల్వ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెట్టి లార్వా గా మారి దోమలు గా తయారై డెంగ్యూ మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపిస్తాయి అని కావున ప్రతి వారానికి ఒక సారి నీరు నిలువ ఉండకుండా చుట్టూ పరిసరాలు పరిశీలించుకోవాలి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. క్రితం డెంగ్యూ వచ్చిన ప్రతి ఒక గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు తగు ఆరోగ్య సూచనలు ఇచ్చి , ఇంట్లో ఫోకల్ స్ప్రేయింగ్ మరియు ఏంటి లార్వా ఆపరేషన్ నిర్వహించి రక్త పరీక్షలు చేసి మందులు సరఫరా చేయడం జరిగింది. ఎవరికైనా అనారోగ్యం సంభవిస్తే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా స్థానికంగా ఉన్న ఆశ కార్యకర్తల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఉచితంగా మందులు తీసుకొని ఆరోగ్య సేవలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్లు ధనుంజయ మలేరియా సభ్యుని టీ ఆఫీస్ నుండి ప్రసాద్ ఆరోగ్య సిబ్బంది శెట్టినాగరాజు, కృష్ణవేణి ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది.

# ముక్త్ భారత్ అభియాన్ వర్చువల్‌లాంచ్‌లో ఎంపి మాధవి



కొయ్యూరు : భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రారంభించిన ప్రధానమంత్రి టిబి(క్షయవ్యాధి) ముక్త్ భారత్ అభియాన్ వర్చువల్‌లాంచ్ కార్యక్రమంలో అరకు ఎంపి గొడ్డేటి మాధవి పాల్గొన్నారు.

# సచివాలయం సిబ్బంది అవగాహన కార్యక్రమం




విశాఖపట్నం (విజయభాను న్యూస్) :

4 వ జోన్ జీవీఎంసీ 33 వార్డ్ లో సచివాలయం సిబ్బంది సీజనల్ వ్యాధులు నివారణకు డ్రై డే కార్యక్రమం నిర్వహించి ప్రజలకు పరిసర ప్రాంతాలు పరిశుభ్రత పాటించాలని నీటి కుండీలు పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా, దోమలు వృద్ధి చెందకుండా నివారించు కోవాలని తద్వారా డెంగ్యూ మలేరియా, చికెన్ గున్య తదితర వ్యాధులు నుండి రక్షించుకోవాలని కోరుకున్నారు ఈ అవగాహనా కార్యక్రమం లో వైస్సార్సీపీ వార్డ్ ప్రెసిడెంట్ రంధి గోపి కృష్ణ, సిటీ సెక్రటరీ పాల శ్రీహరి రెడ్డి సచివాలయం సిబ్బంది పి వి కిరణ్ కుమార్, జయచంద్ర, శానిటేషన్ రాజు, జాన్ వాలంటీర్ లు లీల,జాగరపు కిరణ్ ,నవీన్,నాగలక్ష్మి, యామిని, గౌరీ పాల్గొన్నారు

# ప్రజలకు నాణ్యమైన పాలన అందించడమే లక్ష్యం

## - 53వార్డులో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో కె.కె రాజు



మద్రిపాలెం (విజయభాను న్యూస్): గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వార్డు మురళీనగర్-6 సచివాలయం - 1086295 మద్రిపాలెం జాకీర్ హుస్సేన్ నగర్,ప్రిన్స్ అపార్ట్మెంట్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు, స్టాండింగ్ కమిటీ మెంబర్,53వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ తో కలిసి పర్యటించారు.ఈ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరిగే విధంగా వివిధ సంక్షేమ ఫలాలు, నిజాయితీగా నిష్పక్షపాతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించడమే కాకుండా మౌలిక వసతులు అభివృద్ధి చేసి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచే విధంగా గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు.



ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చల్లా రజినిఈశ్వరరావు,సేనాపతి అప్పారావు, డైరెక్టర్లు యన్ రవి కుమార్,53వార్డు నాయకులు సదరం జ్ఞానేశ్,రామ లక్ష్మీ, హనుమంతు,షేఖ్ బాబ్జి,వల్లి, జోష్ణ,సూర్య, బాను,చిన్నా, భాస్కర్, సంపత్, గోవింద్, భాస్కర్,జయలక్ష్మీ, సీనియర్ నాయకులు చిరంజీవి,హరిపట్నాయక్,రాఘవులు,అచ్చుతరావు,రమేష్,దవయంతి,సచివాలయం సిబ్బంది,వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తెలుగు వెలుగు కోసం విశేష కృషి

**- ఎక్కడైనా అమలు చేయలేదంటే పోలీసులకి ఫిర్యాదు చేయండి - సింహాచలంలో ఘనంగా జాతీయ సాహిత్య సంబరాలు ప్రారంభం**



సింహాచలం(విజయభాను న్యూస్): రాష్ట్రంలో తెలుగు భాష ను ప్రతి ఒక్కరూ విధిగా అమలు చేయాల్సిందేనని, ఇందుకోసం అధికార భాషా సంఘం తరపున తాము పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామని పద్మవిభూషన్, రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు.. శుక్రవారం ఇక్కడ సింహాచలంలో జాతీయస్థాయి సాహిత్య సంబరాలు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి.. తొలుత అతిథులంతా జ్యోతిప్రజ్వలన చేసి సాహిత్య సంబరాలను అట్టహాసంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యార్లగడ్డ మాట్లాడుతూ తెలుగు భాషను చైతన్య, నారాయణ వంటి విద్యా సంస్థలు అపహాస్యం చేస్తున్నాయన్నారు. వారి పాఠశాలలు, కళాశాలల్లో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని అమలు చేస్తున్నారని అది ఎంత మాత్రం సరికాదన్నారు. అంతేకాకుండా ఆంగ్ల విద్యా బోధన కోసం కట్టిన విద్యార్థుల ఫీజులతో ఇష్టారాజ్యంగా ప్రకటనలు ఇస్తూ పరోక్షంగా ప్రజలను, విద్యార్థులను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు.

దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తెలుగు భాషకు ప్రాచీన హెూదా లభించింది అన్నారు.. ఆ తర్వాత జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అధికార భాషా సంఘంతో పాటు అనేక సంస్థలు ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో తెలుగు విధిగా అమలు చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రత్యేక జీవో జారీ చేయడం జరిగిందన్నారు.. అలా కాకుండా ఎక్కడైనా తెలుగును అమలు చెయ్యనట్లు అయితే ప్రతి ఒక్కరు కూడా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉందన్నారు.. తెలుగు భాషను విధిగా అమలు చేయాలని ఇప్పటికే అన్ని జిల్లాలు పర్యటించి ఆయా జిల్లాల కలెక్టర్లతో కూడా సమీక్ష సమావేశంలు నిర్వహించామన్నా రు.. త్వరలో మరోసారి జిల్లాలవారీగా పర్యటిస్తూ తెలుగు భాషను విధిగా అమలు చేయాలని స్పష్టము గా చెప్పడం జరుగుతోంది అన్నారు.. ఆహ్వాన పత్రం లు శిలా ఫలకం లు., ఉత్తర ప్రత్తురంలు, అధికారుల అదేశాలు, ప్రజలు కోసం జారీ చేసే ప్రకటనలు ఇలా అన్నీ కూడా తెలుగు లోనే అమలు చేయాలని స్పష్టము చేశామన్నారు..

**ప్రతి ఒక్క ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగు అమలు చేయాలన్నారు...**

కవులు, రచయితలు సాహితీవేత్తలు తమ పిల్లలను విధిగా తెలుగు పాఠశాలల్లో చేర్పించాలని, అప్పుడే వారు మీరు రచించిన కథలు, ఇతర పుస్తకాలు( పిల్లలు) చదివేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఏడాదిలో పది నెలల పాటు సాహిత్యము, రచనలు చేసి మిగతా రోజుల్లో తెలుగు భాష ప్రచారానికి పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ సమాజాన్ని జాగృతం చేసే విధంగా రచనలు చేయాలన్నారు. పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు మాట్లాడుతూ సమాజాన్ని జాగృతం చేసేది సాహిత్యవేత్తలే అన్నారు.. వారి రచనల్లో కథల ద్వారా సమాజం కు ఎంతో మేలు చేకూరుతుందన్నారు.

తనకు కూడా సాహిత్యమంటే అత్యంత ఇష్టం అన్నారు.. గౌరవ అతిథిగా హాజరైన అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘము కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సింహాచలం పుణ్యక్షేత్రంలో, స్వామి పాదాల చెంత జాతీయస్థాయి సాహిత్యసంబరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు.

2019 లో నిర్వహించిన నాటి సమావేశాలు నేటికీ స్ఫూర్తిగా మిగిలాయని, అదే ఉత్సాహంతోఇప్పుడు మూడు రోజుల పాటు ఈ సాహిత్య సంబరాలు జరగనున్నట్లు తెలిపారు.. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి విచ్చేసిన సాహిత్య వేత్తలకు సింహాచలం గొప్పతనాన్ని, క్షేత్రమహత్యం శ్రీను బాబు వివరించారు. స్వామి దర్శనం చేసుకోవాలని , కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ రచయిత దామెర వేంకట సూర్యారావు మాట్లాడుతూ వంద లాధి మంది రచయితలు, కవులు ఒక చోట చేరి తాము రచించిన అనేక రచనల పై సమీక్ష చేయడం ఎంతో ముదావహం అన్నారు.. ఇటువంటి సమావేశాలు,సంబరాలు జరిగితేనే రచయతలు నుంచి సరికొత్త ఆలోచనలతో మరికొన్ని రచనలు బయటకు వస్తాయి అన్నారు.

ఈ సమావేశంలో పాల్గొన్న వారందరికీ కూడా మరిన్ని రచనలు చేసే విధంగా ప్రోత్సాహం అందించాలని ఆయన కోరారు.. ప్రియమైన రచయితలు సాహిత్య సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇందూ రమణ మాట్లాడుతూ మూడేళ్ల విరామం తర్వాత జరుగుతున్న సాహిత్య సంబరాలు లో పాల్గొన్న వారందరికీ కూడా అభినందనలు తెలిపారు. మూడు రోజుల పాటు అనేకమంధి రచయితలు తమ నూతన ఆవిష్కరణలు చేసుకోవడానికి ఇక్కడ అవకాశం కలుగుతుందన్నారు ఈ సందర్భముగా స్మరనిక ప్రత్యేక సంచికను అవష్కరించారు.

# సెపక్ తక్ర రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక




దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : సెపక్ తక్ర రాష్ట్రస్థాయి పోటీలకు మండలంలోని పెదనందిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు, మొత్తంగా పశ్చిమగోదావరి జిల్లా దొమ్మేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగు సబ్ జూనియర్, సీనియర్ పోటీలకు జిల్లా తరపున పదిమంది బాలికలు, పదిమంది బాలురు ఈ క్రీడా పోటీలకు వెళ్ళనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఎం. పాండురంగారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యు.వి.ఎన్. వర్మ, తెలిపారు. ఈ విద్యార్థులను ప్రోత్సహించేందుకు, శుక్రవారం దేవరాపల్లి ప్రభుత్వం ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కె.వి.రమణ, ఆ పాఠశాలల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, వేచలపు వెంకటరావు, ఐస్ ఫ్యాక్టరీ సత్యనారాయణ కుమారుడు కె. రవికుమార్, ల సహకారంతో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం క్రీడలలో చక్కగా రాణించాలని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిడి టి. నాగేశ్వరరావు, మండల ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షుడు కె. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార లోపాన్ని అధిగమించండి

## గర్భిణీలకు బాలింతలకు ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ సూచన

## నారాయణరాజుపేట గ్రామంలో శ్రీమంతాలు, పోషకాహారం పంపిణీ



పోస్కాహారం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తో నాయకులు

అనకాపల్లి జిల్లా (మాకవరపాలెం) : మండలంలోని నారాయణరాజుపేట పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం జరిగింది. స్థానిక సర్పంచ్ పీలా వరలక్ష్మి, నాయకులు పీలా సూరిబాబు, రామనాయుడు, గురాల రమణ, పీల శ్రీను తదితరులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఐ సత్యవతి పర్యవేక్షణలో అక్కడ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఘనంగా సీమంతం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదే సమయంలో పోషకాహార మాసోఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాహారం ఎలా పొందాలి అనే విషయంపై ఆహార ప్రదర్శన చేసి అవగాహన కల్పించారు. అతిథులందరూ ఆహర ప్రదర్శనకు ఆకర్షితులయ్యారు. వారిని ఎంతగానో అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీమంతాలు, పోషకాహార పంపిణీ లో పాల్గొని అంగన్వాడి సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ పోషకాహార లోపాన్ని అధిగమించాలని, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, వైసీపీ పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, వైసిపి నాయకులు చిటికెల రమణ, భద్రాచలం, హరిబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు నాగేశ్వరరావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో అరుణశ్రీ, తాసిల్దార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీవాని పాలెం లో ఘనంగా అన్న సంతర్పణ



మధురవాడ : భీమిలి సెప్టెంబర్ 09 గోదావరి విలేఖరి మహా విశాఖ, గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జీవీఎంసీ జోన్ 2 పరిధి 6వ వార్డు పిఎం పాలెం లక్ష్మి వాని పాలెం లో గ్రామ ప్రజలు అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ వినాయకుని నవరాత్రి ఉత్సవాలు దేశ వ్యాప్తంగా చేసుకునే గొప్ప పండగని, గణనాథుని నవరాత్రి ఉత్సవాలు ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.

## సచివాలయం సిబ్బంది అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం (విజయభాను న్యూస్) :

4 వ జోన్ జీవీఎంసీ 33 వార్డ్ లో సచివాలయం సిబ్బంది సీజనల్ వ్యాధులు నివారణకు డ్రై డే కార్యక్రమం నిర్వహించి ప్రజలకు పరిసర ప్రాంతాలు పరిశుభ్రత పాటించాలని నీటి కుండీలు పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా, దోమలు వృద్ధి చెందకుండా నివారించు కోవాలని తద్వారా డెంగ్యూ మలేరియా, చికెన్ గున్య తదితర వ్యాధులు నుండి రక్షించుకోవాలని కోరుకున్నారు ఈ అవగాహనా కార్యక్రమం లో వైస్సార్సీపీ వార్డ్ ప్రెసిడెంట్ రంధి గోపి కృష్ణ, సిటీ సెక్రటరీ పాల శ్రీహరి రెడ్డి సచివాలయం సిబ్బంది పి వి కిరణ్ కుమార్, జయచంద్ర, శానిటేషన్ రాజు, జాన్ వాలంటీర్ లు లీల,జాగరపు కిరణ్ ,నవీన్,నాగలక్ష్మి, యామిని, గౌరీ పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ కోసం.. వేలాదిగా వస్త్ర సంచులు పంపిణీ చేస్తోన్న.. వివేకానంద సంస్థ..

*- అభినందించిన..మంత్రి గుడివాడ అమర్నాథ్..*



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :

1000 వస్త్ర సంచులు ఆవిష్కరణ పర్యావరణ పరిరక్షణ కోసం విశాఖ, పాత నగరంలో ఉన్న వివేకానంద సంస్థ వేల సంఖ్యలో వస్త్ర సంచులను పంపిణీ చేస్తోంది. మంత్రి గుడివాడ అమర్నాథ్, ద్రోణంరాజు శ్రీవాత్సవ చేతులమీదుగా ఈరోజు మరో 1000 సంచులను ఆవిష్కరించింది. ఇప్పటివరకు 2500 వస్త్ర సంచులను నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేశారు. సంచులతోపాటు వారందరికీ కూరగాయలను కూడా పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు నిరుపేద కుటుంబానికి చేయూత అందించడం కోసం. కూరగాయలు, వస్త్ర సంచులు పంపిణీ చేస్తున్న వివేకానంద సంస్థ సభ్యులను మంత్రి అమర్నాథ్ అభినందించారు. పేడాడ రమణకుమారి, మహిళా సభ్యులు భవాని, నాగమణి, రాణి, సావిత్రి, ఉమాదేవి, సుజాత, పైడ్రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత




విశాఖపట్నం (విజయభాను న్యూస్) :

సీజనల్ వ్యాధుల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జీవీఎంసీ 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు. శుక్రవారం వార్డులో సచివాలయాల సిబ్బంది, వార్డు వాలంటీర్లతో కలిసి ఫ్రైడే డ్రైడే పేరుతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఎవరి ఇంటి పరిసరాలను వారే శుభ్రం చేసుకోవాలని ఫ్రైడే డ్రై డే గా మార్చుకోవాలని పలు ఇళ్ళల్లోకి వెళ్ళి కరపత్రాలు అందచేసి అవగాహన కల్పించారు.సీజనల్ వ్యాధులు డెంగీ,మలేరియా, అతిసారం వంటి వ్యాధులు వ్యాపించకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఇళ్ళ మధ్య గల పాత ఇళ్ళు,ఖాళీ స్థలాల్లో మురుగు నీరు, వర్షం నీరు చేరడంతో ఆయా స్థల యజమానులకు సమాచారం ఇచ్చి ఆయా స్థలం బాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులకు నాగరాజు సూచనలు చేశారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే ను తూచా తప్పకుండా పాటించాలని, విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని కోరారు.సెక్రటరీలు నళిని,భవాని, రాధ,అంజలి, అశ్విన్,రాజు,మధు,ఆశావర్కర్ పద్మ,వాలంటీర్లు విష్ణుప్రియ, సంతోషి,సుకన్య, హబీబుల్లా, జావేద్,మోజేష్, శివపార్వతి లు ర్యాలీ లో పాల్గొన్నారు.

## కాలేజీ అభివృద్ధికి శంకుస్థాపన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర నాయుడు, సర్పంచ్ సుజాత



అనకాపల్లి జిల్లా (గొలుగొండ) మండలం లోని ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో గల గవర్నమెంట్ జూనియర్ కాలేజీకి నాడు- నేడులో భాగంగా మైనర్ రిపేర్స్ మరియు కాంపౌండ్ వాల్ కి నిధులు మంజూరు చేయబడ్డాయి. శుక్రవారం నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల. భాస్కర నాయుడు , గ్రామ సర్పంచ్ మరియు గొలుగొండ మండల వైఎస్సార్సీపీ మహిళాధ్య క్షురాలు లోచల సుజాత, యం. పి.పి. మణికుమారి, భూమి పూజ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ గంగరాజు , ఫీల్డ్ ఇంజినీర్ సత్యనారాయణ స్థానికయం.పి.పి.టి.సి చింతల బుల్లిప్రసాద్, మరియు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# 29 వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ సిద్ధి వినాయక నవరాత్రుల మహోత్సవములు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :

29 వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ సిద్ధి వినాయక నవరాత్రుల మహోత్సవములు సందర్భంగా ఆంథోనీ నగర్ యూత్ బాయ్స్ ఆధ్వర్యంలో గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది యొక్క అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గారు విచ్చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి గౌరవ అతిథులు రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం 29వ వార్డు మాజీ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్ గారు మరియు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బుల్లెట్ రవి, అరుగుల రాజ్ కుమార్, బొండాడ వెంకట్రావు, కిరణ్. బొట్ట మల్లిబాబు, కొండబాబు శ్రీనివాస్, కొండలరావు మాస్టర్, గంగరాజు మరియు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అలాగే ఆంథోనీ నగర్.యూత్ బాయ్స్ పాల్గొని ఈ యొక్క అన్నదాన. కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# ప్రభుత్వంగ సంస్థలు అమ్మే హక్కు మోడీకి లేదు




పరవాడ : దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను వ్యతిరేకిస్తూ శుక్రవారం విశాఖ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ముందు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో భాగంగా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎన్టిపిసి సింహాద్రి ముందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. స్టీల్ ఇంటక్అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశంలో ఉన్నటువంటి 607 ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయాలని, మిగిలిన మరికొన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మేయాలని చూస్తున్న ఈ తరుణంలో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని,స్వతంత్ర భారతంలో 75 సంవత్సరాల చరిత్రలో భారతదేసం సంపాదించుకున్నటువంటి సంపద అంతటినీ కూడా మోడీ అమ్మేయాలని చూడడం దుర్మార్గమైన చర్యని, దేశంలో అత్యధికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తానని చెప్పానే ఉన్నటువంటి ఉపాధి అవకాశాలను గండికోడుతూ అన్ని ప్రభుత్వ సంస్థలను మూసేయాలని చూస్తూ దేశ యువత యొక్క భవిష్యత్తును అంధకారంలోకి నిడుతున్నారని అన్నారు. మోడీ యొక్క దుర్మార్గమైన పాలనను, దుర్మార్గమైనటువంటి ఆలోచనలు తిప్పుకోవడానికి సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం,యువతను నడుం బిగించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుంటేనే యువత యొక్క భవిష్యత్తు బాగుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో బి అప్పారావు, జెర్రిపోతుల మోహన్ కుమార్, కోరాడ వెంకట్రావు, బి పైడిరాజు,మాసరపు అప్పలనాయుడు, డొక్కా నర్సింగరావు, కోన రామునాయుడు,జి పెంటారెడ్డి, రాజుల నాయుడు, చింతకాయల కొర్లయ్య,జి సత్యనారాయణ, జి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆత్మహత్యల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) :

కెన్ ఫౌండేషన్, ధరణి సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యాన ప్రపంచ ఆత్మహత్యల వ్యతిరేక దినోత్సవం ( సెప్టెంబర్ 10 ) సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. కె . వి. బులి కృష్ణ తన కార్యాలయం లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా యువత, కౌమార బాలికలలో ఆత్మహత్యల నివారణకు ప్రచారం చేయాలని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2022 సంవత్సరానికి "మన చర్యల ద్వారా ఇతరులలో ఆశ కలిగిద్దాం " అనే థీమ్ ని ఇచ్చింది. కనుక నిరాశలో , డిప్రెషన్ లో వున్న వారిని గుర్తించి ఆత్మహత్య చేసుకోవాలి అనే ఆలోచన నుంచి వారిని బయట పడేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కెన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సంతోష్ పుల్లేటికుర్తి, ధరణి సంస్థ కార్యదర్శి బి. హరి , అడ్వొకేట్స్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వానికి

# ప్రజల బ్రహ్మారథం

*- ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు*



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : గడపగడపకు మన ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు అన్నారు . గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలో నరేంద్రపురం , ఉప్పవరం , మల్లవరం గ్రామాలలో ఎమ్మెల్యే , మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ తో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోన సంధ్య బుజ్జి , జడ్పిటిసి లాలం రాంబాబు , కో - జెడ్పిటిసి నర్మాల కుమార్ మండల పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకరరావు , ఆయా గ్రామ సర్పంచులు , ఎంపీటీసీలు , వైసిపి నాయకులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# కస్తూర్బా ( కేజీబీవీ ) బాలికల వసతి గృహాల్లో సమస్యల తిష్ట

- స్పెషల్ ఆఫీసర్ దురుషుతనం.
- విద్యార్థులపై నీచ పదజాలంతో దూషణ.
- భరించలేక కన్నీరు పెడుతున్న విద్యార్థినిలు..
- మెనూ పాటించకుండా నాసిరకం భోజనం పెడుతున్న వైనం.
- పరుగులతో కూడిన భోజనం
- కూరలో నూనె ,కారం,ఉప్పు లేకుండా చప్పగా భోజనం.
- విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న స్పెషల్ ఆఫీసర్,
- త్రాగు నీరు కరువు ఉన్న పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్
- అవస్థలు పడుతున్న విద్యార్థునులు అడిగితే ఇంటికిపొమ్మంటున్న స్పెషల్ ఆఫీసర్.

అల్లూరి సీతారామరాజు జిల్లా, విజయభాను,పాడేరు, పాడేరు కస్తూర్బాయి వసతి గృహంలో భోజనాలు సక్రమంగా పెట్టడం లేదని ప్రత్యేక అధికారి పనితీరు బాగోలేదు మాకు వద్దు అంటూపాఠశాలకు చెందిన విద్యార్థినిలు పాఠశాల ప్రాంగణం వీడి బ్యాగులు పట్టుకొని భారీ వర్షంలో తడుచుకుంటూ కాలినడకన సుమారు నాలుగు కిలోమీటర్ల నడుచుకుంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేరుకొని ధర్నాకు దిగారు.వివరాల్లోకి వెళితే అల్లూరి జిల్లా పాడేరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మౌలిక సదుపాయాలు లేవని భోజనం లో మెనూ అమలు చేయడం లేదని బియ్యం శుభ్రం చేయించకుండా పురుగులతో ఉన్న అన్నం వండిపెడుతున్నారని కూరలో ఉప్పు,కారం,నూనె లేకుండా చప్పగా పెడుతున్నారని మంచినీరు లేదని విద్యార్థులతో తోటపనులు చేయిస్తుందని దాని వలన చేతులు బొబ్బలు కాస్తున్నాయని విద్యార్థినులపై వాడకూడని పదజాలంతో దుర్భాశలాడుతుందని ప్రశ్నిస్తే వ్యక్తిగతంగా కక్షసాధింపు చేస్తుందని విద్యార్థినిలు భయంతో ఉంటున్నారని అందుకే ఇలాంటి స్పెషల్ ఆఫీసర్ మాకొద్దు వెంటనే వేరే స్పెషల్ ఆఫీసర్ ని నియమించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని పెద్ద ఎత్తున స్పెషల్ ఆఫీసర్ మాకొద్దని నినాదాలు చేస్తూ ధర్నా చేశారు.ఐతే కలెక్టర్ కార్యాలయనికి చేరుకున్న పోలీసులు విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నచ్చచెప్పడానికి ప్రయత్నం చేశారు.తర్వాత ఏ టి డబ్ల్యు వచ్చి సమస్యలు తెలుసుకుని మీ సమస్యలు చెప్పండి పరిష్కరిస్తామని విద్యార్థినులందరు పాఠశాలకు వెళ్లాలని కోరారు దానికి విద్యార్థు అంగీకరించలేదు ససేమిరా అనడంతో కలెక్టర్ గారు ఐటిడిఏ లో స్పందన కార్యక్రమంలో ఉన్నారని అందరూ కాకుండా ఒక పది మంది అక్కడ వచ్చి సమస్యలు చెప్పాలని మిగతా వారంతా పాఠశాలకు వెళ్లాలని అక్కడ అధికారులు వచ్చి విచారణ జరిపి ఏంచేయాలో నిర్ణయం తీసుకుంటారన్నారు. విద్యార్థి సంఘాలు ఏం జరిగిందని అడిగి తెలుసుకున్నారు ఇలాంటి సంఘటనలు మళ్లీ జరిగితే ఐటీడీఏ ముట్టడిస్తామని హెచ్చరించారు



# అధికారులు జిల్లా కేంద్రంలోనే అందుబాటులో ఉండాలి

## జిల్లా అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

## జిల్లా సమీక్షా మండలి సమావేశంలో వెల్లడించిన జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ




శ్రీకాకుళం : జిల్లా అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. విధి నిర్వహణలో అధికారులు జిల్లా కేంద్రంలోనే నివాసం ఉండాలన్నారు. ప్రభుత్వం విద్య, వైద్య, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. జిల్లా సమీక్షా మండలిలో సమస్యలు పరిష్కారానికి చక్కని వేదికన్నారు. రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెంది ప్రభుత్వ ఫలాలు అందరికీ అందాలని వెల్లడించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సమీక్షా మండలి సమావేశాన్ని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, రాష్ట్ర పశు సంవర్థక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ లతో ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఉన్నతాధికారులతో మాట్లాడి రైతులకు అవసరమైన ఎరువులు సరఫరాకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఇరిగేషన్ లో గత కొంత కాలంగా ఉన్న సమస్యలను ఉన్నతాధికారులతో ఒక ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఇరిగేషన్ లో ఉన్న చిన్న చిన్న సమస్యలు, గుర్రపు డెక్కలు తొలగించేందుకు జిల్లా కలెక్టర్ తో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని ఆయన చెప్పారు. జిల్లాలో చేపడుతున్న పంచాయతీ రాజ్ పనులకు సంబంధించి కాంట్రాక్టర్లు నిలిపి వేసిన పనులకు కొత్త ప్రతిపాదనలుతో రీ టెండరింగ్ చేపట్టనున్నట్లు వివరించారు. నాడు నేడు పనులు విజయవంతంగా చేపడతున్నట్లు చెప్పారు. ప్రతీ మండలంలో రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటుకు ఉన్నత పాఠశాలలను అప్ గ్రేడ్ చేస్తామన్నారు. నియోజకవర్గానికి ఒక జూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాలగా అప్ గ్రేడ్ చేస్తామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి పిహెచ్ సి సిహెచ్సీ లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించడం కోసం చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

హౌసింగ్ నిర్మాణంలో మెరుగ్గా ఉందని, మరిన్ని నిర్మాణాలు పూర్తి చేయడానికి చర్యలు తీసుకొని గృహ నిర్మాణాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లా ముందుండే విధంగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ ప్రాధాన్యత గల విషయాలను చర్చించాలన్నారు.

వ్యవసాయ శాఖ జెడి శ్రీధర్ జిల్లాలో వ్యవసాయానికి సంబంధించి చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరిస్తూ ఈ క్రాప్ నమోదు, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు సరఫరా, డ్రోన్ టెక్నాలజీ, తదితర వాటి గూర్చి వివరించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ధ్యానం సేకరణ, ప్రభుత్వ కార్యక్రమాలు అమలు బాధ్యతను అధికారులు శత శాతం సాధించే విధంగా లక్ష్యాలు నిర్ణయించాలని చెప్పారు. రైతులు డిఎపి ఎంత సరఫరా చేయమంటే అంత చేయాలని జెడిని ఆదేశించారు. శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ ఈ క్రాప్ గడువు పెంచాలని, వరి నాట్లు కొంత ఆలస్యం జరిగిందని, గుర్రపు డెక్క తీయించేందుకు జిల్లా కలెక్టర్ 40 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ వరి నాట్లు చేసిన ప్రతి సెంటు భూమిని ఈ క్రాప్ లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పంటలు పోతే సబ్సిడీ పై విత్తనాలు సరఫరా చేస్తారన్నారు. ఒక ఎక్కర భూమికి ఎంత ఎరువులు వేస్తే దిగుబడి ఎంత వస్తుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్ర పశు సంవర్థక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో ఉన్న భూములకు సాగు అందించే అవకాశాన్ని గూర్చి చర్చించారు. డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ పోలాకి మండలంలో ఇంత వరకు కొన్ని భూముల్లో వరి నాట్లు జరగలేదని, సముద్ర తీర ప్రాంత గ్రామాల్లో పంట పొలాల్లోకి సముద్ర నీరు వస్తుందని, వరి నారు ముదురుపోయిందని చెప్పగా బూస్టర్ డోస్ వేయాలని, ఎరువులు రెండు సార్లు వేయాలని, శాస్త్రవేత్తలను ఒకసి తీసుకువస్తామని జెడి చెప్పారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ తీర ప్రాంత రైతులకు ఒక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన పరచాలని జెడిని ఆదేశించారు.

వంశధార ఎస్ఈ డోల తిరుమలరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన నిధులతో కాలువల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కలు తీయించినట్లు చెప్పారు. మెటీరియల్ నిరుపయోగంగా ఉందని, సిఐడి అనుమతి తీసుకుని మెటీరియల్ వినియోగానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్థక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు సభ దృష్టికి తీసుకువచ్చారు. వంశధారలో షట్టర్లు లేనందు వలన లీకేజీలు అవుతున్నాయని శాసన మండలి సభ్యులు సభ్యులు దువ్వాడ శ్రీనివాస్ చెప్పగా జిల్లా ఇన్ చార్జ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కలుగజేసుకొని ఈ సమస్యను పది రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పారు. అవసరమైతే ఇరిగేషన్ మంత్రి, కార్యదర్శి, జిల్లా కలెక్టర్ తో విజయవాడ ఒక ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు.

వంశధార కాలునలకు లైనింగ్ పనులు తప్పనిసరిగా ఉండాలని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమతి కూడా లభించిందని, పనులన్నీ ఈ ప్రభుత్వం హయాంలోనే జరగాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు చెప్పారు. వంశధార, నారాయణపురం అనుసంధానం ఎంత వరకు





వచ్చిందని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అడుగుగా ఎస్ఈ తిరుమలరావు తగు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లాలోని ఆయా ప్రాజెక్టుల అధికారులు ఖరీఫ్ సీజన్ లో అధికారులు జిల్లాలోనే అందుబాటులో ఉండాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు ఎస్ఈ తిరుమలరావుకు చెప్పారు. శాసన సభ్యులు రెడ్డి శాంతి మాట్లాడుతూ వంశధార ఆధునీకరణ, హిరమండలంలో కొంత మంది నిర్వాసితులకు పరిహారం గూర్చి, కరకట్లు నిర్మాణం పై వివరించారు.

ఎచ్చెర్ల శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్ మాట్లాడుతూ నియోజక వర్గానికి నారాయణపురం, మడ్డువలస, తోటపల్లి నుండి వచ్చే నీటికి కాలువల్లో గుర్రపు డెక్క తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని,

లస్కర్లు వేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఇన్ చార్జ్ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ గుర్రపు డెక్కలు తొలగింపులపై ఒక ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నామని, మీ మీ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను సంబంధిత ఎస్ఈ ల ద్వారా ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ఈ ని ఆదేశించారు. స్థానికంగా ఉన్న చిన్న చిన్న పనులను పూర్తి చేయాలని ఎస్ఈ ని ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులను కలసి అక్కడ సమస్యలు తెలుసుకొని నివేదికను సిద్ధం చేసి అందజేయాలన్నారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ పై చర్చించారు. ప్రతిపాదనలు అందజేయాలని జిల్లా ఇన్ చార్జ్ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఇరిగేషన్ పనులు పక్కాగా, నాణ్యతతో ఉండాలని, భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉండాలన్నారు. జిల్లాలో పనిచేస్తున్న అధికారులు జిల్లా కేంద్రంలోనే అందుబాటులో ఉండాలని ఇన్ చార్జ్ మంత్రి అధికారులను ఆదేశించారు. సమయానికి అందుబాటులో లేకపోయినా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు తెలిపారు.

పంచాయతీ రాజ్ శాఖ ద్వారా జరుగుతున్న పనులపై ఎస్ఈ వివరిస్తూ ప్రాధాన్యత భవనాలు 1863 నిర్మాణం జరుగుతోందని వివరించారు. బకాయిలు ఉన్న బిల్లులు విడుదలకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రాధాన్యత భవనాలు ఆపకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ ప్రాధాన్యత భవన నిర్మాణాలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులను కోరారు. కోర్టు కేసులు ఉన్నవి తప్ప మిగిలిన వాటిని ప్రారంభించాలన్నారు. రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న పనులను ఇంతవరకు పూర్తి చేయలేదని, పనులు పూర్తి చేయకపోతే సంబంధిత కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఎస్ఈ ని ఆదేశించారు.

ఎవరైతే కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయలేదో సంబంధించిన పనులకు కొత్త ప్రతిపాదనలు పంపి ఒక కాపీ తనకు అందజేయాలని ఇన్ చార్జ్ మంత్రి ఆదేశించారు. హిరమండలంలో వంతెన నిర్మాణం చేపట్టలేదని శాసన సభ్యులు రెడ్డి శాంతి చెప్పగా కాంట్రాక్టరును మార్చి కొత్త ప్రతిపాదనలు పంపాలని ఇన్ ఛార్జ్ మంత్రి సంబంధించిన డిఈని ఆదేశించారు. కొరసవాడ కాగువాడ వంతెన మంజూరు చేసినందుకు శాసన సభ్యులు రెడ్డి శాంతి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎచ్చెర్ల నియోజకవర్గంలోని సమస్యలను ప్రస్తావించారు.

ఆర్డబ్ల్యుఎస్ ఎఇ వర ప్రసాద్ జల జీవన్ మిషన్ పై వివరించగా శాసన సభాపతి, రెవెన్యూ శాఖ మంత్రి, పశు సంవర్థక శాఖ మంత్రి, పాతపట్నం, ఎచ్చెర్ల నియోజకవర్గంలలో పనులు జరగడం లేదని చెప్పగా కాంట్రాక్టర్లు రావడం లేదని ఎస్ఈ చెప్పగా ఈ సమస్యను ఇఎన్సీ దృష్టి లో పెట్టాలని తెలిపారు. గత మూడు నెలలుగా జల జీవన్ మిషన్ పై సమీక్ష చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ చెప్పారు. ఎఈలు పెర్ఫార్మెన్స్ పెంచాలని ఆదేశించారు. జగనన్న కాలనీలు 700 వరకు ఉన్నాయని, వాటిలో ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. డిశంబరు నాటికి కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా జరుగుతుందని కలెక్టర్ వివరించారు. మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ నియోజక వర్గంలోని ఉద్దానం, జల జీవన్ సమస్యలు పై చర్చించారు.

సమగ్ర శిక్ష ఎపిసి జయప్రకాష్ జిల్లాలో జరుగుతున్న నాడు నేడు పనులపై వివరించారు. మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ హైస్కూల్ అప్ గ్రేడ్ చేసి జూనియర్ కళాశాలు ఏర్పాటు చేసిన వాటి గూర్చి మాట్లాడగా జిల్లా ఇన్ చార్జ్ మంత్రి బొత్స సత్యనారాయణ కలుగజేసుకొని ప్రాధాన్యత ప్రకారం చేసినట్లు చెప్పి, మంత్రి సూచించిన సూచనలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. పలాస మండలంలో రెండు హైస్కూల్లు అప్ గ్రేడ్ కోసం ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి సీదిరి అప్పలరాజు చెప్పారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల మంజూరు చేస్తామన్నారని చెప్పగా మంజూరుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్ చార్జ్ మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పాడైన పాఠశాల భవనాలు, కొత్త భవనాలు, తదితర వాటికి 900 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వివరించారు. ఆయా నియోజకవర్గాల శాసన సభ్యులకు మంజూరు చేసిన జాబితా పంపనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ మాట్లాడుతూ

కవిటి జూనియర్ కళాశాలలో ప్రస్తుతం తెలుగు మీడియం ఉన్నదని, కొత్తగా ఒరియా మీడియం కూడా తరగతులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఇన్ చార్జ్ మంత్రిని కోరగా ప్రతిపాదన అందజేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మెళియాపుట్టి మండలంలో పట్టుపురం గ్రామం, పాతపట్నం మండలంలో గిరిజనులు ఎక్కువగా ఉన్నందు వలన జిల్లా అధికారులు వచ్చి సందర్శించి నాడు నేడు కార్యక్రమంలో చేర్చవలసినదిగా శాసన సభ్యులు రెడ్డి శాంతి కోరగా గిరిజన సంక్షేమలో లేకపోతే నాడు నేడు కార్యక్రమంలో ఉంటాయని ఇన్ చార్జ్ మంత్రి చెప్పారు.

గృహ నిర్మాణ శాఖ పిడి గణపతిరావు జిల్లాలో చేపడుతున్న గృహ నిర్మాణాలు గూర్చి వివరించారు. పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ సరియైన సమయంలో ఇసుక అందడం లేదని చెప్పగా సరియైన సమయానికి ఇసుక సరఫరా చేయాలని జిల్లా ఇన్ చార్జ్ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. 90 రోజులు పూర్తి అయినా ఇళ్ల స్థలాల పట్టాలు, గృహాలు మంజూరు కాలేదని శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్ చెప్పగా 90 రోజులుని 180 రోజులకు పెంచడమైనదని ఏ పథకమైనా సంవత్సరానికి రెండు పర్యాయాలు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా ఇన్ చార్జ్ మంత్రి బొత్స సత్యనారాయణ వివరించారు.

వైద్య ఆరోగ్య శాఖ నుండి చేపడుతున్న వివిధ సేవలు, వివిధ కార్యక్రమాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. మీనాక్షి వివరించారు. పాతపట్నం, కొత్తూరు మండలాల్లో పిహెచ్ సీలు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టాలని శాసన సభ్యులు రెడ్డి శాంతి కోరగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని డిఎంహెచ్ఓ తెలిపారు. గనులు, తదితర శాఖల పై సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రాధిక శాసన మండలి సభ్యులు పివిఎన్ మాధవ్, డిసిఎంఎస్ అధ్యక్షులు చల్లా సుగుణ, డిసిసిబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్. సువర్ణ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. విజయ సునీత, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న చాతుర్మాస్య దీక్ష

## - 60 రోజులపాటు సాగిన విశాఖ శారదా పీఠాధిపతుల దీక్ష

## - రేపు రిషికేష్ నుంచి విశాఖకు స్వరూపానందేంద్ర




రుషికేశ్ (విజయభాను న్యూస్): హిమాలయ పాద ప్రాంతమైన రిషికేష్ వేదికగా పవిత్ర గంగా నది తీరంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు చేపట్టిన చాతుర్మాస్య దీక్ష శనివారం(10వ తేదీ)తో ముగుస్తుంది. పీఠాధిపతులు ఆదివారం(11వ తేదీ) ఉదయం డెహ్రాడూన్ విమానాశ్రయం నుండి బయలుదేరి ఉదయం 9.30 గంటలకు విశాఖ చేరుకుంటారు. పది గంటలకు చినముషిడివాడలోని పీఠం ప్రాంగణానికి వెళతారు. విశాఖ నగరానికి వస్తున్న స్వరూపానందేంద్ర స్వామికి అఖండ స్వాగతం పలికేందుకు పీఠం భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. రిషికేష్ వద్ద గంగాతీరంలోని విశాఖ శ్రీ శారదాపీఠం ఆశ్రమంలో జూలై 13వ తేదీన చాతుర్మాస్య దీక్షను ప్రారంభించారు. ఆధ్యాత్మిక ప్రవాహాన్ని తలపించేలా 60 రోజులపాటు దీక్ష నిర్వహించారు. దీక్షా కాలంలో ఆదిశంకరాచార్యుల వారి ప్రస్థాన త్రయ భాష్య పాఠాలను వేద విద్యార్థులకు బోధించారు. ఉపనిషత్తులలో ఒకటైన తైత్తిరీయోనిషత్తు, శంకరాచార్యులు రచించిన అద్వైత పంచ రత్నాలు, ఉపదేశ సహస్రి ప్రకరణ గ్రంధాన్ని సాధువులు, స్వాములకు ఉపదేశించారు. దేవభూమిగా పేరున్న రిషికేష్ ప్రాంతంలో నెలకొన్న పురాతన ఆశ్రమాలను సందర్శించారు. పీఠం రిషికేష్ ఆశ్రమంలో పలువురు మహా మండలేశ్వర్లుతో సమావేశమై వేదాంత చర్చలు నిర్వహించారు. బ్రహ్మచార విద్యార్థులు, సాధు సంతులకు అన్నదానం చేసారు. రాజశ్యామల అమ్మవారిని ఉపాసిస్తూ నిత్యం పుణ్యస్నానమాచరించి గంగమ్మ తల్లికి హారతులిచ్చారు. శ్రీ శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరులను ఆరాధిస్తూ వేదాంత చింతన మధ్య పవిత్రమైన చాతుర్మాస్య దీక్షా కాలాన్ని గడిపారు.

దీక్ష ముగింపు సందర్భంగా స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర శనివారం గంగా నదికి పూజలు చేసి, వపన సంస్కారం నిర్వహిస్తారు. భగవద్గీత పారాయణ చేసిన అనంతరం సీమోల్లంఘన ప్రక్రియలో భాగంగా హరిద్వార్ వెళతారు.



# సింహగిరిపై ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు

## - ఐదు రోజుల పాటు విశేష హోమాలు, పారాయణలు

## - దేవతా మూర్తులకు పవిత్రాల సమర్పణ



సింహాచలం(విజయభాను న్యూస్): సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా కొనసాగిన పవిత్రోత్సవాలు శుక్రవారం నాటితో ముగిసాయి.. ఈ నేపథ్యంలోనే శుక్రవారం తెల్లవారుజామున సింహాద్రినాథుడు, శ్రీదేవి భూదేవి అమ్మవార్లుకు ప్రత్యేక పూజాది కార్యక్రమంలు నిర్వహించారు.. అనంతరం ఏకాంత స్వప్న తిరుమంజనం గావించారు.. పవిత్రోత్సవాల్లో భాగంగా ప్రతి రోజు విశేష హోమాలు పారాయణ లు జరిపారు,, వేదమంత్రోచ్ఛారణల, మృదుమధుర మంగళవాయిద్యాల నడుమ పవిత్రాలను స్వామి ,అమ్మవార్లకు సమర్పించారు.. అన్ని అనుబంధ ఆలయాలు, దేవతామూర్తులకు కూడా పవిత్రాలను సమర్పించి ఏడాది పొడవునా జరిగిన పూజాది కార్యక్రమాలు, కైంకర్యాలలో తమకు తెలిసి, తెలియక తప్పులు ఏమైనాచేసి ఉంటే క్షమించాలని అంతా కోరుకున్నారు.. చివరి రోజు మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా జరిపించారు.. శుక్రవారం నాటితో ఈ పవిత్రోత్సవాలు ముగిసాయి.. ఆలయ స్థానాచార్యులు టిపి రాజగోపాల్, పురోహితులు కరి సీతారామాచార్యులు.. ఇన్చార్జి ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, వెంకట రమణాచార్యులు,, ప్రసాద్ ఆచార్యులు ఏఈవో ఆనంద్ కుమార్ ,ట్రస్టు బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, దినేష్ రాజు, సతీష్, ఎం రాజేశ్వరి , డి. రామ లక్ష్మి, ఎస్.శ్రీదేవి, శ్రీదేవి వర్మ వంకాయలు నిర్మల, బయ్య వరపు రాద, ప్రత్యేక ఆహ్వానితులు చందు యాదవ్ తదితర పాలకమండలి సభ్యులు అంతా పాల్గొన్నారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం

## - ప్రజా సంఘాలు, శాఖ లు బలోపేతం

## - సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ




తిరుపతి (విజయభాను న్యూస్): మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు సాగించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడేందుకు పార్టీ శ్రేణులు రాజకీయం గా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా సిపిఐ జిల్లా సమితి సభ్యులు, శాఖ కార్యదర్శుల రెండు రోజుల పాటు జరిగే వర్క్ షాప్ విశ్వనాథ్ అధ్యక్షతన శుక్రవారం తిరుపతి లో ప్రారంభమైంది. ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ అధికారం లోకి వచ్చాక దేశం లో వున్న కార్పొరేట్ శక్తులు ప్రపంచం లోనే అత్యంత ధనవంతులుగా ఎదిగారని, పేదలు మరింత పేదలు గా మిగిలారు అని అన్నారు. రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన నిధులు, హక్కుల ను సాధించుకోవడం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయింది అని విమర్శించారు. మోడీని చూస్తే జగన్ కలలో కూడా భయపడే పరిస్తితి నెలకొందని అన్నారు. రాష్ట్ర కోసం పోరద కుంటే ప్రజలు గుణపాఠం చెప్పడానికి వెనకడబోరని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలి అని కోరారు. అక్టోబర్ 14 వ తేదీ నుండి విజయవాడ లో జరిగే సీపీఐ జాతీయ మహా సభ లను జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం దేశం లో, రాష్ట్రం లో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో విజయవాడ నగరం లో జరగనున్న సీపీఐ జాతీయ మహా సభలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

## చంద్రబాబు ఆస్తులపై లక్ష్మీపార్వతి పిటిషన్.. కొట్టేసిన సుప్రీంకోర్టు

ఢిల్లీ: తెదేపా అధినేత చంద్రబాబు ఆస్తులపై విచారణ జరపాలంటూ వైకాపా నేత లక్ష్మీపార్వతి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఒకరి ఆస్తులు తెలుసుకోవడానికి మీరెవరని విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. హైకోర్టు అన్ని విధాలా ఆలోచించే ఈ పిటిషన్‌ను కొట్టివేసిందని తెలిపింది. ఎవరి ఆస్తులు.. ఎవరికి తెలియాలని కోర్టు ప్రశ్నించింది. లక్ష్మీపార్వతి లేవనెత్తిన అంశానికి విలువ లేదంటూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.

# కొప్పరపు కవులు కి ఘన నివాళులు

## వారి సేవలు అజరామరం

మద్దిలపాలెం (విజయభాను న్యూస్): ఆశుకవి పద్య పితామహులు, శ్రీ కొప్పరపు కవుల కళాపీఠం 20వ వార్షికోత్సవం శుక్రవారము అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బీచ్ రోడ్ లో ఉన్న కొప్పరపు కవుల విగ్రహాలకు అధికార భాషా సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, జస్టిస్ కేజీ శంకర్, కొప్పరపు కవుల కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు మాశర్మ,అప్పన్న ధర్మ కర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు తదితరులంతా పూలమాలలు వేసి ఘనము గా నివాళులు అర్పించారు..

ఈ సందర్భంగా వీరంతా మాట్లాడుతూ కొప్పరపు కవుల గొప్పతనాన్ని తెలియజేశారు. గంటకు 500కు పైగా పద్యాలను ఆలపించిన గొప్ప మహొన్నతు లని అటువంటి వ్యక్తుల పేరిట క్రమం తప్పకుండా అన్ని వేడుకలను నిర్వహించడం అభినంద నీయమన్నారు.



# షిప్ యార్డ్ ఎల్ అండ్ ఎం కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



ములగాడ (విజయభాను న్యూస్) : హిందూస్తాన్ షిఫ్ యార్డ్ లిమిటెడ్ సంస్థ లో విధులు నిర్వహిస్తున్న ఎల్ అండ్ ఎం కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విశాఖ ఎం పి ఎం వి వి సత్యనారాయణ హామీ ఇచ్చారు. శుక్రవారం హెచ్ ఎస్ ఎల్ ప్రధాన ద్వారం వద్ద ఎల్ అండ్ ఎం కార్మికులు సమస్యలను పరిష్కరించాలంటూ చేస్తున్న ధర్నా వద్దకు ఎం పి తో పాటు విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైస్సార్ పార్టీ ఇంచార్జి ఆడారి ఆనంద్ కుమార్, లు చేరుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. షిప్ యార్డ్ యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా చాలా మొండి గా వ్యవహారిస్తుందని, జూన్ 21 షిప్ యార్డ్ ఆవిర్భావ దినోత్సవం రోజున ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశం లో చైర్మన్ ఖత్రి ఎల్ అండ్ ఎం సీరీస్ కార్మికుల కు జులై 2022 నుండి ఇంక్రిమెంట్ ఇస్తానని చెప్పి నేటికీ ఇవ్వకుండా తాత్సరం చేస్తుందని, కార్మికుల సంఖ్య రోజు రోజుకి తగ్గిపోతున్న నేపథ్యంలో అధికారుల నియామకాలు చేపడుతుందని, 15 నుంచి 30 సంవత్సరాల అనుభవంతో పనిచేస్తున్న ఎల్ అండ్ ఎం సీరిస్ ఉద్యోగులను రెగ్యులర్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని, 2017 నుండి పెంచవలసిన భోజన భత్యం నేటివరకు పెంచకుండా తాత్సరం చేస్తుందని ,15 సంవత్సరాలనుండి పనిచేస్తున్న సూపర్వైజర్స్ ను అధికారులుగా చేయడానికి అర్హత ఉన్నప్పటికీ నావిక దళం లో పనిచేసి రిటైర్ ఐన ఉద్యోగులను నియమిస్తుందని, 2019 ఏప్రిల్ నుండి నేటివరకు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు బకాయిలు చెల్లించలేదని, కాంట్రాక్టు కార్మికులకు జి ఓ ప్రకారం వేతనాలు ఇచ్చేలా యాజమాన్యం చర్యలు తీసుకొనేలా చెయ్యాలని కోరుతూ షిప్ యార్డ్ లో నెలకొన్న అనేక సమస్యలను ఎం పి కి యూనియన్ నాయకులు వివరించారు. ఈ సమస్య లన్ని విన్న పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ వెంటనే స్పందించి కేంద్ర నౌకాయాన మంత్రి తో మాట్లాడి త్వరలోనే షిప్ యార్డ్ ను సందర్శించి యాజమాన్యం పై ఒత్తిడి తెచ్చి సమస్య లను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ ని కలిసినవారిలో వైస్సార్ టీయూసీ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రినాథ్ కార్పొరేటర్ పీవీ సురేష్ గుర్తింపు యూనియన్ నాయకులు ఎస్ చంటిబాబు, రాజన అప్పారావు, సత్యనారాయణ, నూకరాజు, గోపాల్ రామచంద్ర, సోమేశ్, అప్పలరాజు తదితరులు ఉన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com